WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూలై 19, 2024 | సంపుటి - 20 | సంచిక 309 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## పెరుగుతున్న దాడులు

గ్రామాలు,పట్టణాల్లో కుక్కల బెడద పెరిగిపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో వెళ్లే వారిపై దాడులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంటుంది. కుక్కకాటు గురైతే తప్పనిసరి యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఈ వ్యాక్సిన్లు అందుబాటులోనే ఉంటున్నాయి. అయితే కుక్కల దాడిలో గాయపడిన వారు ఐదు వ్యాక్సిన్లు వేయించుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటుకు ఆసుపత్రులకు వెళ్తే వైద్యానికి ఖర్చు తడిసి మోపె డవుతుంది. పేదలకు ఇది భారంగా మారుతుంది. ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే 2023 లో 2611 మంది, 2024 లో ఇప్పటివరకు 1564 మంది కుక్కల దాడుల్లో గాయపడ్డారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఈ సంఖ్య ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

# శునకాలు జనం బెంబేలు



## కుక్కల దాడుల్లో పోతున్న ప్రాణాలు

- ఊరూరా ఇదే సమస్య
- నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

'కుక్క'విశ్వాసానికి మారుపేరు. కానీ ఇప్పుడు ఆ కుక్కలే ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న కుక్కల దాడులతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏటా వేల సంఖ్యలో జనం కుక్కల దాడుల్లో గాయపడుతున్నారు. మృతుల సంఖ్య కూడా ఏటేటా పెరుగుతుంది.

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం)**

హైదరాబాద్ జవహర్ నగర్ ఆదర్శనగర్ కాలనీ లో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన రెండేళ్ల బాలుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో కుక్కలు స్వైర విహారం చేసి 22 మందిని గాయపరిచాయి.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలుడిపై కుక్క దాడి చేసింది. ఈ మూడు సంఘటనలు మూడు రోజుల క్రితం జరిగినవే. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఏదో చోట నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కుక్కల బెడద తీవ్రమవగా ఎప్పుడే సంఘటన జరుగుతుందోనని జనం భయపడుతున్నారు. ఇదిలా ఉంటే కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని హైకోర్టు గురువారం తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది. జవహర్ నగర్‌లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

దీంతో రాష్ట్రంలో ఇకనైనా కుక్కల నియంత్రణకు ప్రభుత్వం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో చూడాలి మరి.

**2024 లో ఇప్పటివరకు**

15 మంది చనిపోగా, ఇందులో చిన్నారులు అధికంగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గాయపడిన వారి సంఖ్య వేలల్లోనే ఉంది సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో విశాల్ అనే ఆరు సంవత్సరాల బాలునిపై వీధి కుక్కలు దాడిచేసి చంపేసిన ఘటన సంచలనం సృష్టించింది. తరువాయి2లో..

## చిన్నారులపై దాడులను నియంత్రించాలి

- కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం
- షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన
- చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం

## తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ
- స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపనచిన అధికారులు

4లో..

# రుణమాఫీ పండుగ

- పాస్‌బుక్కులే ప్రామాణికం.. రేషన్ కార్డులు తనిఖీలకే పరిమితం
- తొలిదశలో 11.5 లక్షల మందికి లబ్ధి
- లక్షలోపు రుణాలకు రూ.6,098 కోట్లు జమ
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యం
- హామీ ఇచ్చిన వరంగల్‌లోనే రాహుల్ కృతజ్ఞతా సభ
- సిఎం రేవంత్ వెల్లడి

**లక్ష వరకు తొలిదశలో రుణాల మాఫీ | సచివాలయం నుంచి అట్టహాసంగా ప్రారంభం**

## రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు వాడొద్దు

- నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి
- బ్యాంకర్లకు డిప్యూటి సిఎం భట్టి సూచన
- రుణమాఫీపై బ్యాంకర్లతో సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించా లని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీచేస్తున్నందున వాటికే జమ చేయాలన్నారు. 02



**హైదరాబాద్,జూలై18(నినాదం):**

సచివాలయంలో గురువారం రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందిన వివిధ జిల్లాల రైతులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖిగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పలుచోట్ల జిల్లాల్లో రైతు వేదికల్లో ఉన్న రైతులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడేలా ఏర్పాట్లు చేశారు. రైతులకు రుణమాఫీపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తమకు ఆనందంగా ఉందని, పలువురు రైతులు నేరుగా సిఎంకు వివరించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, ఇలా చేస్తారని ఊహించలేదన్నారు. 02

రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సచివాలయంలో ప్రారంభించారు. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేయడం కోసం ఏకంగా రూ.6,098 కోట్లను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీని ద్వారా 11.5 లక్షల మంది రైతులకు లబ్ది కలగనుంది. రెండో విడతలో భాగంగా రూ.లక్షన్నర రుణమాఫీని ఈ నెలా ఖరులోపు చేయనున్నారు. ఇక ఆగస్టు నెల దాటక ముందే రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయనున్నారు. రైతుల రుణమాఫీ కోసం మొత్తంగా రూ.31 వేల కోట్లను ఖర్చు చేయనున్నారు.

# రైతుబంధు నిధుల దారి మళ్లింపు

## 7వేల కోట్లు రుణమాఫీకి మళ్లించారన్న కెటిఆర్

**హైదరాబాద్, నినాదం:**



రుణమాఫీ పేరిట రేవంత్ సర్కార్ మరోసారి తెలంగాణ రైతులను మోసం చేస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. రైతుబంధు కింద జూన్ నెలలో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారి మళ్లించారని ఆరోపించారు. రైతుబంధు డబ్బు నుంచి కొంత మొత్తం విదిల్చి రుణమాఫీ చేస్తున్నట్లు చెబుతున్నారన్నారు. 40 లక్షల మందికి పైగా రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేస్తారని ప్రశ్నించారు. 2014, 2018లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత కల్పించారన్నారు.2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించిందని.. సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందని తెలిపారు. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు రూ.2 లక్షల వరకు ఉన్న పంటరుణాలు అన్నీ వెంటనే మాఫీ చేయాలన్నారు. అర్హులైన అందరికీ రైతుబంధు విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## కన్నకూతురుపైనే లైంగిక దాడి

**పోక్సో చట్టం కింద నిందితుడి అరెస్ట్**

హైదరాబాద్:

ఓ దగుల్బాజీ తండ్రి కన్న కూతురిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ కిచకున్ని అరెస్టు చేసిన పోలీసులు కేసు నమోదు చేసారు. ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి సాయినగర్ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి హస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన మైనర్ కూతురును ఇంట్లో తల్లి లేని సమయంలో బలాత్కారం చేశాడు. అనంతరం జరిగిన విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడ్ని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

**జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్**

**హైదరాబాద్: శాసనసభ,మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి.**




## కవితకు కస్టడీ పొడిగింపు

### జులై`22 వరకు ..

### ఎయిమ్స్‌లో ఆమె ఆరోగ్య పరీక్షలకు కోర్టు ఆదేశం

02

**న్యూఢిల్లీ, నినాదం:**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎయిమ్స్‌లో చికిత్స పరీక్షలు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. అలాగే కవిత జ్యుడీషియల్ కస్టడీ జులై`22 వరకు మరోసారి న్యాయస్థానం పొడిగించింది. కవిత .అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే. జ్వరంతో బాధపడుతున్న ఆమెను మంగళవారం ఢిల్లీలోని దీన్ దయాల్ ఆస్పత్రికి తరలించి సుమారు రెండు గంటలపాటు చికిత్స చేయగా కుదుటపడ్డారు.



## ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

- పరీక్షా కేంద్రం, నగరాల వారిగా వివరాలు ఇవ్వండి
- ఎన్‌ఎటిని ఆదేశించిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, నినాదం:**

నీట్`యూజీ పేపర్ లీకేజీ, పరీక్ష నిర్వహణలో అవకతవకలపై విచారణ జరుపుతోన్న భారత సర్వోన్నత న్యాయస్థానం.. సుప్రీం కోర్టు..పరీక్ష కేంద్రం, నగరాల వారీగా వాటి ఫలితాలు ప్రకటించాలని ఎన్‌టీఏను ఆదేశించింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు వాటిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని పేర్కొంది. 'నీట్` యూజీ' సంబంధిత పిటిషన్‌లను జులై 22న తిరిగి విచారిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది. ▸▸2లో..

## లాయర్‌తో సమాధానం ఇచ్చిన రాజ్‌తరుణ్

**వ్యక్తిగతంగా హాజరు కాలేనని వెల్లడి**

**మరోమారు నోటీసులు ఇచ్చే యోచనలో పోలీసులు**

**హైదరాబాద్:**

టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తన న్యాయవాది ద్వారా పోలీసులకు సమాధానం ఇచ్చారు. గురువారం పోలీసులు ఎదుట హాజరు కావాలన్న నోటీసులకు లాయర్ ద్వారా సమాధానం పంపారు. తరువాయి2లో..

## డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

- కేసేసిన పదిమందిలో ఒక్కరు కూడా హాల్‌టిక్కెట్లు ఇవ్వరా
- ప్రశ్నించిన హైకోర్టు... ఆగస్ట్ 28కి వాయిదా

**హైదరాబాద్, నినాదం:**

డీఎస్సీ వాయిదా వేయాలంటూ హైకోర్టులో కేసు వేసిన పదిమందిలో ఒక్కరు కూడా డిఎస్సీ విద్యార్థులు కాదని తేలింది. వారు హైకోర్టుకు హాల్ టిక్కెట్లు అందించకపోవడంపై హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. డిఎస్సీ వాయిదాపై హైకోర్టు విచారణ జరిగింది. పదిమంది నిరుద్యోగులు పిటిషన్ దాఖలు చేశారు.నిరుద్యోగుల తరపున సీనియర్ అడ్వకేట్ రవిచందర్ వాదించారు. 02



# బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి

## రాజ్‌భవన్ ముందు కార్మికుల ఆందోళన

**హైదరాబాద్, నినాదం:**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనులను వేలం వేయడాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య డిమాండ్ చేశారు. దేశంలోని 60 బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని నిరసిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజ్‌భవన్‌ను గురువారం ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏరియా నుంచి పలువురు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బడితల సమ్మయ్య మాట్లాడారు. తరువాయి2లో..



# శునకాలు.. జనం బెంబేలు

**ఊరూరా ఇదే సమస్య**

కుక్కల సమస్య అనేది ఓ గ్రామానికో.. జిల్లాకో పరిమితం కాదు. ఊరూరా ఇదే పరిస్థితి నెలకొన్నది. గుంపులుగా తిరుగుతున్న శునకాలతో ఇప్పుడే ఘటన జరుగుతుందోననే ఆందోళన నెలకొన్నది. పిల్లలను పాఠశాలకు ఒంటరిగా పంపించాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. ఉదయం.. సాయంత్రం పిల్లలతో వెంట వెళ్తున్నారు. ఇక వ్యవసాయ పనులకు వెళ్లే తల్లిదండ్రులు

బడికెళ్లిన పిల్లలు క్షేమంగా ఇంటికి వస్తారో లేదోనని కంగారు పడాల్సి వస్తోంది. వివిధ పనులపై ఇళ్ల నుంచి బయటకు వచ్చే కుక్కలు కనిపిస్తే దూరంగా వెళ్లాల్సి వస్తోంది. గ్రామాలు పట్టణ ప్రాంతాల్లో చికెన్, మటన్ దుకాణాలు, మాంసం మార్కెట్ల వద్ద కుక్కలు అధికంగా ఉంటున్నాయి. అక్కడే వీటికి కోళ్లు, మేకలు, గొర్రెల వ్యర్థాలు ఆహారంగా దొరుకుతున్నాయి. దీంతో గ్రామ సింహాలు రెచ్చి పోతున్నాయి. మూగజీవాలతో పాటు మనుషులపై దాడులు చేస్తున్నాయి.

**కానరాని నియంత్రణ చర్యలు**

గ్రామాలు,పట్టణాల్లో కుక్కల బెడద తీవ్రమయింది. కుక్కలు గుంపులుగా విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఈ సమస్య చాలా కాలంగా ఉన్నా పంచాయతీ, మున్సిపాలిటీ ఆధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో కుక్కల సంతతి విపరీతంగా పెరుగుతుంది. ఒక కుక్క సాధారణంగా రెండు నెలలకోసారి గర్భం దాల్చుతుంది. ఏడాది కాలంలో పదుల సంఖ్యలో పిల్లలకు జన్మనిస్తుంది. ఈ క్రమంలోనే కుక్కల సంతతి విపరీతంగా పెరుగుతోంది. కాగా ఈ కుక్కలను నియంత్రించడానికి స్టెరిలైజేషన్ మినహా ప్రత్యామ్నాయ మార్గం లేదు. పునరుత్పత్తి ప్రక్రియను నియంత్రించడానికి శస్త్రచికిత్స చేయాల్సిందే. కానీ ఇదేది అమలుకు నోచుకోకపోవడంతో కుక్కల సంతతికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. నిర్మాణంలో ఉన్న ఇళ్లలో మకాం పెట్టి వీధుల్లో తిరుగుతున్నాయి. కుక్కల దాడుల నుంచి పిల్లలను రక్షించాలని, వాటిని నియంత్రించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించిం

**వీధి కుక్కలను చంపడం నేరం**

వీధి కుక్కల సమస్యకు పరిష్కారం అనగానే అందరికీ వచ్చే మొదటి ఆలోచన వాటిని చంపేయడం. అయితే కుక్కలను చంపకూడదని చట్టం ఉంది. అందుకే పంచాయతీలు, మున్సిపాలిటీలు అలాంటి చర్యలకు వెనుకాడుతున్నాయి.

## 23 నుంచి శాసనసభ సమావేశాలు

శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది . పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. దీనికితోడు కేంద్ర బడ్జెట్ తరవతనే బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. కేంద్రం కేటాయింపులను సరిచూసి బడ్జెట్ పెట్టే యోచనలో ఉన్నారు.

## డిఎస్సీ వాయిదాపై హైకోర్టులో విచారణ

నోటిఫికేషన్‌కు.. పరీక్షకు మధ్య 4 నెలల సమయం మాత్రమే ఇచ్చారన్నారు. ఈ నాలుగు నెలల వ్యవధిలో పరీక్షను వాయిదా వేయాలని నిరుద్యోగులు అనేక ఆందోళనలు చేశారని రవిచందర్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షను కూడా ఇదే రీతిలో నిర్వహించి అభ్యర్థులను గందరగోళానికి గురి చేశారన్నారు. నిరుద్యోగులు ఈ నాలుగు నెలల వ్యవధిలో అనేక పరీక్షలు రాశారన్నారు. ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని.. జూన్ 3న టెట్ పరీక్షలు నిర్వహించారన్నారు. ప్రభుత్వం తరఫున అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి వాదనలు వినిపించారు. పదిమంది కోసం 2.45 లక్షల మంది నిరుద్యోగులను బలి చేయలేమని పేర్కొన్నారు. టెట్ పరీక్షకు డీఎస్సీకి దాదాపు నాలుగు నెలల సమయం ఉందన్నారు. పరీక్షల కోసం లక్షల మంది నిరుద్యోగులు ప్రిపేర్ అయ్యారన్నారు. పిటిషన్ వేసిన పదిమంది డిఎస్సీ ఎగ్జామ్కు అప్లై చేశారా? అనిహై కోర్ట్ ప్రశ్నించింది. గ్రూప్ 1 తో పాటు డిఏవో పాటు డీఎస్సీ కి అప్లై చేశారని పిటిషనర్ల తరుపు న్యాయవాది వెల్లడిరచారు. డీఎస్సీ హాల్ టికెట్లు సబ్మిట్ చేయకపోవడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. పదిమంది పిటిషన్ వేసి ఒకరు కూడా డీఎస్సీ హాల్ టికెట్ ను ఎందుకు సబ్‌మిట్ చేయలేదని ప్రశ్నించింది. తదుపరి విచారణ ఆగస్టు 28కి హైకోర్టు వాయిదా వేసింది. అయితే డీఎస్సీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం అయ్యాయి. ఆగస్ట్ 5కి ముగియనున్నాయి.

## జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

ఆస్పత్రి నుంచి మళ్లీ తీహార్ జైలుకు తరలించారు. కాగా.. కవితకు వైద్య పరీక్షల కోసం ట్రయల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..న్యాయస్థానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎయిమ్స్ ఆస్పత్రిలో కవితకు వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులకు.. కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైద్య పరీక్షలు అనంతరం నివేదికను కోర్టుకు అందించాలని కోర్టు సూచించింది. కాగా.. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియగా.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జైలు అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ క్రమంలో తనకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను, పరీక్ష ఫలితాల్లో వ్యత్యాసాలను మొత్తం పూసగుచ్చినట్లుగా న్యాయమూర్తి దృష్టికి కవిత తీసుకొచ్చారు. అస్వస్థత కారణంగా ఇటీవలే దీన్ దయాళ్ ఆసుపత్రిలో కవితకు పరీక్షలు నిర్వహించి నట్లుగా కోర్టుకు సీబీఐ, ఈడీ తరఫున లాయర్లు వివరించారు. గురువారం విచారణ సందర్భంగా ప్రైవేట్ ఆస్పత్రిలో చెకప్ కోసం కవిత తరపున న్యాయవాదులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే.. ఎయిమ్స్‌లో కవిత ఆరోగ్య పరీక్షలకు న్యాయస్థానం ఆదేశించింది. పరీక్షల అనంతరం ఇందుకు సంబంధించి పూర్తి నివేదికను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఆ తర్వాత కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా..? అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మరోవైపు.. ఇవాళ లేదా రేపు కవితను కలవడానికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావు ఢల్లీి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

## ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టండి

పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను వెల్లడిరచేటప్పుడు విద్యార్థుల వివరాలను కనిపించకుండా చూడాలని సూచించింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్`యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని సందర్భంగా స్పష్టం చేసింది. ఈ సందర్భంగా తీవ్ర వాదనలు కొనసాగాయి. ప్రాథమిక ఆధారాల ప్రకారం, ప్రశ్నపత్రం లీకేజీ కేవల పట్నా, హజారీబాగ్‌లకే పరిమితమైనట్లు కనిపిస్తోందని కోర్టు పేర్కొంది. అయితే, గుజరాత్‌లో అలాంటిదేమీ జరగలేదని చెప్పలేమని అభిప్రాయపడిరది. ఈ నేపథ్యంలో పేపర్ లీక్ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా ఇతర కేంద్రాలు, దేశవ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలిసేందుకు ఫలితాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచడం కీలకమని వ్యాఖ్యానించింది. అయితే, విద్యార్థుల గోప్యత దృష్ట్యా వారి వివరాలు కనిపించడకుండా ఉంచాలని తెలిపింది.

# రుణమాఫీ పండగ



**మొదటిపేజీ తరువాయి**

రుణమాఫీపై సోనియా, రాహుల్ మాటకు కట్టుబడి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ క్రమంలో వరంగల్‌లో ఎక్కడైతే రాహుల్ హామీ ఇచ్చారో అక్కడే కృతజ్ఞత సబను ఏర్పాటు చేసి, రాహుల్‌ను ఆహ్వానిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. తొలివిడతగా రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 రైతు వేదికల్లోని రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సచివాలయం నుంచి ఆయన మాట్లాడారు. మొత్తం 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. ఆర్థికశాఖ ఇప్పటికే బ్యాంకులకు నగదు జమ చేసింది. గతంలో రుణమాఫీ అమలు చేస్తామని ఐదేళ్లు కాలయాపన చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు. రైతు డిక్లరేషన్‌లో భాగంగా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం. ఇంతకుముందు చెప్పినట్లుగానే ఈ నెలాఖరు నాటికి రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలను మాఫీ చేస్తాం. పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుంది. కుటుంబాన్ని నిర్ధారించేందుకే రేషన్ కార్డు ప్రామాణికం. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం అని వివరించారు. గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పులు చేసింది. దీనికి ప్రతి నెలా రూ.7వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5వేల కోట్లు కేటాయిస్తున్నాం. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే వివిధ పథకాల కోసం రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. మొత్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు దశల్లో రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండో విడత రుణమాఫీకి రూ.8వేల కోట్లు అవసరమని అంచనా. రూ.లక్షన్నర నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రైతు రుణాలను ఆగస్టు 15లోపు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో విడత రుణమాఫీకి రూ. 15వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఇది చారిత్రాత్మకరోజని, ఇది రైతులకు పండుగరోజని అన్నారు. ఇబ్బందులు ఎదురైనా, జనాలు అపహాస్యం చేసినా రైతుల రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేస్తోందని.. బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేసి చూపించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సలహాదారు కె. కేశవరావు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుండడంతో గాంధీ భవన్ లో భారీగా సంబరాలు జరిగాయి. ప్రభుత్వం రూ.2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, అధికార ప్రతినిధులు సత్యం శ్రీరంగం, కమల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంబరాలు జరుపుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాల కు పాలాభిషేకం నిర్వహించారు.కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలిదశలో రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేస్తుండటంతో ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకారం కేంద్ర బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న పంట రుణాలకు ఈ పథకం వర్తించనుంది. పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించగా, ఆ అధికారి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌కు సమన్వ యకర్తగా వ్యవహరించనున్నారు. డిసెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

### రుణమాఫీ నిధులను ఇతర అప్పులుకు వాడొద్దు

వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని

# రుణమాఫీకి పాసు బుక్‌నే కొలబద్ద..

**దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం...**
**రుణమాఫీతో 16 ఏళ్ల రాజకీయ జీవితంలో మరుపురాని రోజు**
**రైతులకు రుణమాఫీ చెక్కుల అందజేత**
**వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతులతో రేవంత్ రెడ్డి మాటామంతీ**

హైదరాబాద్:

ఇప్పటి వరకు ఆ మోడల్, ఈ మోడల్ అని పలువురు చెప్పుకున్నారు.... రూ.2 లక్షల రైతు రుణమాఫీతో ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా, నమూనాగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జడ్పీటీసీ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పని చేశానని తెలిపారు. తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈరోజు మరుపురాని రోజని ముఖ్యమంత్రి భావోద్వేగానికి గురయ్యారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించిన కార్యక్రమాన్ని రాష్ట్ర సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని 577 రైతు వేదికల్లోని అన్నదాతలు, రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆయా రైతు వేదికల వద్దనున్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ 2002, మే 6వ తేదీన వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డ్లికరేషన్ ప్రకటించారని, నాడే రూ.2 లక్షల రుణమాఫీకి హామీ ఇచ్చామని గుర్తు చేశారు. 2023, సెప్టెంబరు 17వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ హామీ ఇచ్చారని తెలిపారు. కాంగ్రెస్ అగ్ర నేతల హామీ ప్రకారం.. మంత్రివర్గ సహచరులు, అధికారుల సహకారంతో రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కాంగ్రెస్ మాట ఇస్తే శిలా శాసనమని రుణమాఫీతో మరోసారి నిరూపణ అయిందని ముఖ్యమంత్రి అన్నారు. అరవై సంవత్సరాల ప్రజల ఆకాంక్షను గుర్తించి 2004లో కరీంనగర్ సభలో సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటుకు హామీ ఇచ్చారని, ఎక్కువ ఎంపీ సీట్లున్న ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా తీవ్రంగా నష్టపోతామని తెలిసినా ఇచ్చిన మాట మేరకు తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు.మాట తప్పని,మడమ తిప్పని నాయకురాలిగా,తెలంగాణ ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టు కునేలా సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతుల అనుమతితో తాను, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఢల్లీి వెళ్లి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతామని అన్నారు. ఏ వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో రుణమాఫీ హామీ ఇచ్చామో అక్కడే కృతజ్ఞత సభ పెడతామని, ఆ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించి రాష్ట్ర రైతుల తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ రుణమాఫీ విషయంలో రెండుసార్లు మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.లక్ష రుణమాఫీతో తొలిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని, అయిదేళ్లలో దఫాదఫాలుగా కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే మాఫీ చేశారని మండిపడ్డారు. రూ.లక్ష రుణమాఫీతో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రూ.12 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి దఫాదఫాలుగా కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారని, మొత్తంగా పదేళ్లలో రూ.21



వేల కోట్లకు మించి రుణమాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒకే సారి రుణమాఫీ చేయకపోవడం తో వడ్డీలు మిగిలిపోయి రైతుల అప్పులు తీరలేదన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చలేదని విమర్శించారు. తాము ఒకేదఫా రూ.2 లక్షల మేర రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. తొలి విడతగా 0 నుంచి రూ.1 లక్ష వరకు ఉన్న రుణాలకు రూ.6,098 కోట్లను విడుదల చేశామని ముఖ్యమంత్రి వెల్లడిరచారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోంది

**హత్యలు...హత్యాచారాలు అంటూ జగన్ ఆవేదన**
**వినుకొండ హత్య పరాకాష్ట అంటూ ట్వీట్**

అమరావతి:

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాపోయారు. వినుకొండలో నడిరోడ్డులో జరిగిన హత్యాకండపై గురువారం ట్విట్టర్ వేదికగా జగన్ స్పందిస్తూ లా అండ్ ఆర్డర్ అన్నది ఎక్కడా కనిపించడంలేదన్నారు. ప్రజల మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. వైయస్సార్‌సీపీని అణగదొక్కాలన్న కోణంలో ఈ దారుణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం వచ్చి నెలన్నర రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ అంటే హత్యలు, అత్యాచారాలు, రాజకీయ కక్షలతో చేస్తున్న దాడులు, విధ్వంసాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. నిన్నటి వినుకొండ హత్య ఘటన దీనికి పరాకాష్ట అంటూ విరుచుకుపడ్డారు. నడిరోడ్డుపై జరిగిన ఈ దారుణకాండ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి సహా బాధ్యతతో వ్యవహరించాల్సిన వ్యక్తులు రాజకీయ దురుద్దేశాలతో వెనకుండి ఇలాంటి దారుణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఎవరి స్థాయిలో వాళ్లు రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, పోలీసు సహా యంత్రాంగాలన్నింటినీ నిర్వీర్యం చేశారన్నారు. దీంతో నేరగాళ్లు, హంతకులు చెలరేగిపోతున్నారన్నారు. అధికారం శాశ్వతం కాదని, హింసాత్మక విధానాలు వీడాలని చంద్రబాబును గట్టిగా హెచ్చరిస్తున్నానన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలతో ప్రత్యేక విచారణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతల పరిస్థితులపై దృష్టిపెట్టాలని ప్రధానమంత్రి మోడీ, హోంమంత్రి మంత్రి అమిత్‌షాకి ఈ సందర్భంగా జగన్ విజ్ఞప్తి చేశారు. వైయస్సార్‌సీపీ కార్యకర్తలెవ్వరూ అధైర్యపడొద్దని అన్నిరకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వినుకొండలో టీడీపీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన రషీద్ కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు కరోనా

**ఐసోలేషన్‌లో ఉన్నట్లు అధికారిక ప్రకటన**
**ఆరోగ్యంగానే ఉన్నట్లు బైడెన్ వెల్లడి**

వాషింగ్టన్:

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కోవిడ్`19 సోకింది. ఈ మేరకు వైట్‌హౌస్ సమాచారం ఇచ్చింది. బైడెన్‌లో కోవిడ్ `19 లక్షణాలు కనిపించాయి. త్వరగా కోలుకుని తిరిగి వస్తారు, ప్రస్తుతం క్వారంటైన్‌లో ఉన్న ఆయన, తన పనిని కొనసాగిస్తారని అధికారిక ప్రకటనలో తెలిపింది. 81 ఏళ్ల జో బైడెన్ బుధవారం కోవిడ్ పాజిటివ్ పరీక్షించారు. దీంతో సెల్ఫ్ ఐసోలేషన్ కోసం డెలావేర్‌లోని తన బీచ్ హౌస్‌కు వెళ్లారు. దీనికంటే ఒక రోజు ముందు, లాస్ వెగాస్‌లో జరిగిన నేషనల్ కన్వెన్షన్‌లో బైడెన్ పాల్గొన్నారు. యుఎస్ ప్రెసిడెంట్ పూర్తిగా వ్యాక్సిన్ తీసుకున్నారని, కోవిడ్ `19 బూస్టర్ డోస్ కూడా పొందారని వైట్ హౌస్ తెలిపింది. ఇటీవలి బూస్టర్ మోతాదు సెప్టెంబర్ 2023లో అందించినట్లు వెల్లడిరచింది. ఆ తర్వాత కూడా అతనికి కోవిడ్ సోకింది. అయినప్పటికీ, కోవిడ్ లక్షణాలు చాలా తేలికపాటివిగా ఉన్నట్లు, త్వరలోనే కోలుకుంటారని వైట్ హౌజ్ వర్గాలు పేర్కొన్నాయి. తనకు కోవిడ్ సోకినట్లు అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ సోషల్ మీడియా ఎ, `లాట్‌ఫామ్ ఎక్స్‌లో తెలిపారు. ‘కోవిడ్ `19 బారిన పడ్డాను, కానీ నేను క్షేమంగా ఉన్నాను, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు. ఈ వ్యాధి నుండి కోలుకునేందుకు ఒంటరిగా ఉంటాను. ఈ సమయంలో కూడా అమెరికన్ ప్రజల కోసం పని చేస్తాను అని తెలిపారు. తాను స్వల్ప అస్వస్థతకు మాత్రమే గురయ్యానని బైడెన్ మరో ట్వీట్‌లో తెలిపారు. బైడెన్‌కు శ్వాసకోశ లక్షణాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడి అధికారిక వైద్యులు వెల్లడిరచారు. జలుబు, దగ్గు, ఇతర సాధారణ రోగ లక్షణాలతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాస రేటు, ఊపిరి తీసుకునే రేటు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు అన్నీ సాధారణ స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. అక్షుఎఆ`19 పరీక్ష నిర్వహించడంతో పాజిటివ్ వచ్చిందని. అఆఅ మార్గదర్శకాలకు అనుగుణంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.కాగా, జో బైడెన్ చివరిసారిగా జూలై 2022లో కోవిడ్ బారిన పడ్డారు. ఇదిలా వుంటే, అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, దేశంలో ఇటీవలి కాలంలో కోవిడ్ `19 కేసులు పెరిగాయి. గత వారంతో పోల్చితే జూలై 6తో ముగిసిన వారంలో 23.5 శాతం ఎక్కువ కోవిడ్ కేసులు నమోదయ్యాయని తాజా డేటా చూపుతోంది.

## బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి

దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి రాగానే త్వరగతినా 60 సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగించే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయడం వల్ల దేశంలో అనేకమంది ఉద్యోగాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని శ్రావణపల్లి ఓసీని వేలం వేయడానికి కేందప్రభుత్వం సిద్ధపడిరదని, తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని అడ్డుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేసి, దేశంలో 60 బొగ్గు బ్లాకులను సింగరేణికే అప్పగించి, కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని, లేకుంటే టీబీజీకేఎస్ ఆద్వర్యంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## లాయర్‌తో సమాధానం ఇచ్చిన రాజ్‌తరుణ్

తాను అందుబాటులో లేనని విచారణకు హాజరు కాలేనని రాజ్ తరుణ్ తెలిపారు. కాగా వ్యక్తి గతంగా రాజ్ తరుణ్‌ను విచారణ చేయాలనుకుంటున్న పోలీసులు.. మరోసారి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లో రాజ్ తరుణ్ ప్రేమ..పెళ్లి వ్యవహారం సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. నటి లావణ్య.. నటుడు రాజ్ తరుణ్, నటి మాల్వీ మల్హోత్ర, ఆమె సోదరుడిపై నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో రాజ్‌తరుణ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా తెలుగు రాష్టాల్లో, టాలీవుడ్ ఇండస్ట్రీలో పెను సంచలనం సృష్టిస్తున్న హీరో రాజ్ తరుణ్.. హీరోయిన్లు లావణ్య, మాల్వీ మల్హోత్రా కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తుండగా.. తాజాగా ఊహించని రీతిలో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది. ఇప్పటి వరకూ రాజ్ తరణ్ వర్సెస్ లావణ్యగా కేసు నడవగా సంచలన విషయాలే వెలుగుచూశాయి. అయితే.. మాల్వీ మల్హోత్రా గురించి షాకింగ్ విషయాలు వెలుగు చూడటంతో మరోసారి ఈ కేసు వ్యవహారం ఇండస్ట్రీలో బర్నింగ్ టాపిక్ అయ్యింది. మాల్వీ మల్హోత్రాపై ప్రొడ్యూసర్ యోగేష్ తల్లి సంచలన ఆరోపణలు చేశారు. మాల్వీ బండారం మొత్తం యోగేష్ తల్లి బయటపెట్టారు. యోగేష్‌ని ట్రాప్ చేసి తమ ఆస్తి కాజేసిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో తన కుమారుడి జీవితాన్ని మాల్వీ నాశనం చేసిందన్నారు. తప్పుడు కేసుతో యోగేష్‌ను జైలుకు పంపిందంటూ ఆమె ఆరోపించారు. నాలుగేళ్లుగా మాల్వీ ఇబ్బంది పెడుతోందంటూ కంటతడి పెట్టారు. 2020లో ముంబైలో ఉన్నప్పుడు మాల్వీపై యోగేష్ కత్తితో దాడి చేసిన ఘటన అందరికీ గుర్తుండే ఉంటుంది. మాల్వీ పెళ్లికి ఒప్పుకోవట్లేదని దాడి చేశాడంటూ అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. నాడు జరిగిన అన్ని విషయాలు మీడియా వేదికగా వివరించడంతో పాటు.. మాల్వీ`యోగేష్ కాల్ లిస్ట్ కూడా యోగేష్ తల్లి బయటపెట్టడంతో ఈ కేసులో మరో ట్విస్ట్ చోటుచేసుకున్నట్లు అయ్యింది. ఈ సంచలన ఆరోపణలపై ఇంత వరకూ రాజ్ తరుణ్ కానీ.. మాల్వీ కానీ స్పందించలేదు.

## సంపాదకీయం

# అబద్ధాల ప్రచారంలో ఆరితేరారు !

పదేళ్లపాటు రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా పాలించి, అక్రమాలకు పాల్పడి, అవినీతిని మూటకట్టుకుని, రాష్ట్రాన్ని దివాళా తీయించిన కెసిఆర్ కుటుంబం ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎలా పడగొట్టాలా అన్న ఆలోచనలో పడిరది. ఎమ్మెల్యేలు పార్టీని వీడిపోతున్నా..కట్టడి చేసుకోలేని వారు.. మళ్లీ తమదే రాజ్యం అని విర్రవీగుతున్నారు. అవినీతిలో మునిగి తేలిని వారికి అధికారలేమి ఉక్కపోతగా మారింది.అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై అదేపనిగా విమర్శలు ఎక్కుపెడుతోంది. నవ్విపోదురు గాక నాకేంటి అన్న చందంగా పదేపదే ప్రజలను తప్పుదోవ పట్టించేలా విమర్శలు చేస్తోంది. తమ అవినీతి బయట పడకుండా, తమ అక్రమాలు ప్రజలు గుర్తించకుండా ఎదురుదాడి మార్గాన్ని బిఆర్ఎస్ నేతలు ఎంచుకున్నారు. హరీష్‌రావు, కెటిఆర్, నిరంజన్ రెడ్డి, జగదీశ్ రెడ్డిలు ఇందులో ప్రధాన భాగస్వాములుగా రోజూ విమర్శలు తప్ప మరో పనిలేకుండా సాగుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతిని వెలుగులోకి తీసుకొస్తూనే ఉంది. రైతుబంధు కింద గుట్టలకు, వెంచర్లకు, హైవేలకు నగదును అందజేసిన ఘనత మన కెసిఆర్ ప్రభుత్వానిది. రైతుభరోసా కింద ఇప్పుడు అర్హులకే సాయాం అందించాలని సర్కార్ నిర్ణయిం చింది. ఇలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అర్హులైన రైతులకే సాయం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా ఏదైనా పొరపాటు ఉందా లేదా అన్నది కూడా చూడకుండా భూతద్దం పెట్టి వెతికే పనిలో పడ్డారు. ఏడు నెలలకే బ్రహ్మాండం బద్దలు అయినట్లు.. తామంతా బంగారం తాపడం చేస్తే..కరగనాకినట్లుగా గగ్గోలు పెడుతున్నారు. ప్రజలు వీరికి సిగ్గులేదా అని ఈసడిరచుకుంటున్నారు. ఉన్న ఎమ్మెల్యేలు జారుకుంటు న్నారు. మొన్న పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతలు పెట్టారు. అయినా వారిలో మార్పు రావడం లేదు. ఇంకా ఎలాంటి వాతలు పెడితే మార్పు వస్తుందో ప్రజలు గుర్తించి, ఆపని చేయాల్సి ఉంది. దాదాపు ఏడున్నర లక్షల కోట్లు అప్పులు చేశారు. విద్యుత్ కొనుగోళ్లలో భారీ అవినీతికి పాల్పడ్డారు. అవినీతిపై విచరాణ జరక్కుండా కోర్టులకు ఎక్కారు. విచారణ జరపరాదని కోరుకున్నారు. కానీ సుప్రీం సుతిమెత్తగా మొట్టికాయలు వేసిందనే చెప్పాలి. విచారణ కమిషన్ జడ్జిని మార్చండి అని చెప్పిందే తప్ప..విచారణ ఆపమని చెప్పలేదు. దీనికి కూడా సుప్రీం తమకే అనుకూలంగా చెప్పిందని కెటిఆర్ తదితరులు జబ్బలు చర్చుకున్నారు. విద్యుత్ ఒప్పందాలపై అవినీతి జరక్కుంటే ..కెసిఆర్ మహాశయుడు ఎందుకు విచారణ ఆపమంటున్నారో చెప్పడం లేదు. అవినీతి లేకుంటే బాజాప్తా కమిషన్ ముందు తన వాదన వినిపించ వచ్చు. ప్రజలు కేవలం కెసిఆర్ కుటుంబ అహంకారంతో విసిగిపోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. ఈ విషయం తెలియకుండా ప్రజలు పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేశారని ప్రజలను కూడా తప్పుపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ వారు అధికారం చేపట్టే నాటికి రాష్ట్రం ఏడున్నల లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. అయినా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని భరోసా ఇస్తోంది. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు చెక్ పెడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంట్ బిల్లును ఉచితంగా అమలు చేస్తున్నారు. గ్యాస్ సిలిండర్‌కు రూ.500లను కూడా అమలు చేస్తూ పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తోంది. కానీ బిఆర్ఎస్ నేతలు ఆరింట ఒక్కటే అమలవుతోందని గుడ్డిగా విమర్శలు చేసి నవ్వులపాలు అవుతున్నారు. ఇక అన్నింటిని మించిన రైతు రుణమాఫీకి కూడా శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 'రైతు రుణమాఫీ' అమలుకు శ్రీకారం చుట్టారు. ఆగస్టు 15 గడువు కంటే ముందే ఏకకాలంలో రుణమాఫీ చేసేలా సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90లక్షల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో రుణాలు ఉన్న రైతుల ఖాతా సంఖ్య 70లక్షలే. ఇంకా దాదాపు 6.36 లక్షల మంది రైతులకు రుణాలు ఉన్నా రేషన్ కార్డులు లేవు. వారందరినీ కూడా దృష్టిలో ఉంచుకుని రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలోని రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని కేసీఆర్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక విడతల వారీగా రూ.25వేల రూపాయలు చొప్పున లక్ష వరకు చేశారు. ఆ లబ్ది కూడా అరకొర రైతులకే లబ్ది చేకూరింది. కేంద్ర ప్రభుత్వం అందజేసే ఫసల్ బీమాను కూడా అహంకారపూరిత ధోరణితో కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేయలేదు. దీంతో పంట నష్టం వాటిల్లినప్పుడు ఎంతోమంది రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రాష్ట్ర ప్రభుత్వమైనా ఆదుకుందా అంటే అదీ లేదు. ఏనాడూ బీఆర్ఎస్ నాయకులు రైతుల పొలాలను పరిశీలించిన పాపాన పోలేదు. రైతులు ఏం పంట వేయాలో తామే చెబుతామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామంటూ నష్టాల ఊబిలోకి దించారు. రబీలో పంట వేసుకోవాలా వద్దా, వేస్తే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందా లేదా అన్న సంశయంతో చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరం అయ్యారు. తెచ్చిన అప్పులు కట్టలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వాటిని కూడా గత ప్రభుత్వం దాచిపెట్టింది. రైతు బీమా కింద నగదును అందజేశారంటే ఎంతమంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారో అర్థం అవుతుంది. ఇంతేగాక రైతులకు సంకెళ్లు వేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రాజెక్టుల రీడిజైన్, నూతన ప్రాజెక్టుల నిర్మాణాల పేరిట రైతుల నుంచి భూములు లాక్కుని వారిని నడిసంద్రంలో వదిలేసిన పాపం కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుంది. నష్ట పరిహారం అడిగితే లాఠీలతో భయపెట్టిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. భారీ లెక్కలతో పబ్బం గడిపారే తప్ప ఏనాడూ రాష్ట్ర ప్రయోజనాలకు, రైతుల అభివృద్ధికి పాటుపడలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులకుప్పగా మార్చారు. అదేమంటే ఆస్తులు సమకూర్చామని చెబుతున్నారు. ఆస్తులు మాత్రం కెసిఆర్ కుటుంబ సభ్యులు సమకూర్చుకున్నట్లుగా ఉంది. అప్పులను తగ్గించుకుంటూ..వడ్డీల భారన్నా తగ్గించేలా ప్రణాళికలు వేసుకుంటూ..ఇచ్చిన హామీలను అమలు చేసేలా కాంగ్రెస్ నడుం బిగించింది. రైతురుణమాఫీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యల్లో చిత్తశుద్ది ఉంది. ఎందుకంటే ఈ హామీ అమలు కోసం వారు నానా తంటాలు పడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటినుంచీ రాష్ట్ర పురోగాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రైతులను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు పక్కా ప్రణాళికలను రూపొందిస్తోంది.

# రైతు రుణమాఫీతో సమర్ధత చాటుకున్న రేవంత్



### హామీలను గట్టెక్కించే యత్నంలో ఆచితూచి అడుగు

### కెసిఆర్ ప్రభుత్వంతో పోలిస్తే ..సత్తా చాటుకునే నేతగా గుర్తింపు

హైదరాబాద్:

ఏడు నెలలైనా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెట్టారు. ఇంకెప్పుడు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు ప్రకటన రావడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్వలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందడం లేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. గురువారం ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేనులోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో రుణమాఫీని ఎప్పుడు, ఎలా చేస్తారో చెప్పలేని వారు ఇప్పుడు విమర్శలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని భావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరిగిందనే చెప్పాలి. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. సీఎంగా బాద్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు.. ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలిసిందే. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదుతో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది. రైతుల రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరం ఉందని అంచనా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పక్కా ప్రణాళికలతో ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసేలా చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నిరూపించుకున్న ఘనత దక్కించుకున్నారు.

## రుణమాఫీ సాహసోపేతమైన నిర్ణయం

### మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడి

నిర్మల్ : రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఋణమాఫీ నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలు రైతు రుణమాఫీ అమలు చేస్తోందన్నారు. రైతు ఋణమాఫీ గురించి గతంలో చాలా ఆందోళనలు జరిగినా.. ఎవ్వరూ ఇంత ధైర్యం చేయలేదని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దఫా 11లక్షల 50 వేల మంది రైతులకు లక్ష లోపు రూ.7వేల కోట్లు సాయంత్రం నాలుగు గంటలకు జమ అవుతుందని ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు.

## చిన్నారులపై దాడులను నియంత్రించాలని ఆదేశం

### కుక్కల దాడి ఘటనపై హైకోర్టు ఆగ్రహం

### షెల్టర్ హోమ్‌లకు తరలించే ఆలోచన చేయాలని సూచన

### చిన్న పిల్లలను రక్షించే మార్గాలు అన్వేషించాలని ఆదేశం

హైదరాబాద్:

చిన్నారులపై వీధి కుక్కల దాడిపై హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చిన్నారులపై కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని కోర్టు ఆదేశించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలో 3లక్షల 80 వేల వీధికుక్కలు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించడం సాధ్యం కాదని తెలిపింది. రహదారులపై వ్యర్థాల వల్లే కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని కోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి కోర్టు వాయిదా వేసింది. కుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. జవహర్‌నగర్‌లో కుక్కల దాడిలో సంవత్సరం న్నర బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా... వీధి కుక్కల దాడి ఘటనలను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ తెలిపారు. కుక్కల దాడి ఘటనలు నివారించేందుకు స్టేట్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం వెల్లడిరచారు. హైదరాబాదులో ఆరు కేంద్రాల వద్ద కుక్కలకు స్టెరిలైజేషన్ చేస్తున్నామని హైకోర్టుకు ప్రభుత్వం తెలియ జేసింది. ఒక్కో కేంద్రం వద్ద సుమారు రోజుకు 200 కుక్కలకు స్టెరిలైజేషన్ ఉంటుందన్నారు. అయితే స్టెరిలైజేషన్ ద్వారా దాడి ఘటనలను ఎలా ఆపుతారని హైకోర్టు మరో ప్రశ్న వేసింది. షెల్టర్ హోమ్స్‌కు తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఎనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. నాగపూర్‌లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్‌లో పెట్టినట్టు హైకోర్టుకు అనిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయ్యి పరిష్కారం చూపాలని ధర్మాసనం తెలిపింది. అలాగే తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని అర్బన్ హెల్త్ సెంటర్లు, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో కుక్కలు దాడులు చేస్తే తక్షణం అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని వైద్యా రోగ్య శాఖను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## తెరుచుకున్న పూరీ రత్నభాండాగారం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన పర్యవేక్షక కమిటీ

### స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపనచిన అధికారులు

పూరీ:

పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్‌ను అధికారులు గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్న భాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్‌గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ జాబితాను సిద్ధం చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక...మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు. జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నాథుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి... రత్న భాండాగారం మరమ్మతులు పూర్తయిన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు...

# జగన్నాథ ఆలయంలో రాజకోట రహస్యం

(ఆధ్యాత్మిక చింతన )



### ఎన్నో విశేషాలకు నిలయం పూరీక్షేత్రం

భువనేశ్వర్ :

భారతీయ సంస్కృతిలో అదో అద్భుతం. అలాంటి పుణ్యక్షేత్రం ఇప్పుడు అపూర్వమైన భాండాగారాంతో ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. రత్న భాండాగారాన్ని తెరిచి, రహస్య ప్రదేశాలకు తరలించారు. ఇందులో సొమ్ము ఎంతటి విలువ కలిగి ఉందో అన్నది చర్చగా మారింది. నిజానికి పూరీ క్షేత్రం అంతా అద్భుతమే. పౌరాణిక` చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. పూరీ. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం. అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ కూడా అలాంటిదే. మన సంస్కృతీ` సంప్రదాయాల కూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర`సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు.. వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్ కి విశిష్ట స్థానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది. 17వ శక్తి పీఠంగా ఇక్కడి విమలా దేవి పూజలందు కుంటోంది. శివకేశవ తత్వానికి ప్రతీక. వైష్ణవ శక్తికి కేంద్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోన్న వైభవ క్షేత్రం పూరీ. ప్రతి హిందువూ తన జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించి తీరాలనుకునే ఒకానొక దివ్యధామం. చార్ ధామ్ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైంది.జగన్నాథ రథయాత్ర విశేషాల సమాహారం. అందులో ప్రతిదానికీ ఓ వైశిష్ట్యం వుంది. రథయాత్రలో జగన్నాథుని రథాన్ని 'నందిఘోష్' గా వ్యవహరిస్తారు. ఎరుపు, పసుపు రంగులతో చేయబడిన దివ్య వస్త్రాలతో అలంకరించబడిన ఈ రథం 45 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. దీనికి పదహారు చక్రాలుంటాయి. బలభద్రుడి రథాన్ని 'తాళ్‌ధ్వజ్' పేరుతో పిలుస్తారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న దివ్య వస్త్రాలతో దీన్ని అలంకరిస్తారు. దీని ఎత్తు 44 అడుగులు. తాళ ధ్వజ్ కు 14 చక్రాలు ఉంటాయి. అదేవిధంగా సుభద్రాదేవి రథాన్ని 'దర్ప దళన' అంటారు. ఈ రథానికి 12 చక్రాలుంటాయి. జగన్నాథుడు ఎన్ని ఆటంకాలనైనా దాటుకుని తన భక్తజనాన్ని కలుసుకోడానికి పెద్ద పెద్ద చక్రాలను రథానికి పూన్చుకుని అంగరంగ వైభవంగా వస్తాడు. అందుకే వాటికి 'జగన్నాథ రథచక్రాల్' అన్న పేరొచ్చింది. పూరీ జగన్నాథ ఆలయ గోపురపు అంచు మీద.. సుదర్శన చక్రం దర్శనమిస్తుంది. ఇది నారాయణ రూపంలో నాలుగోది. దీనిపై ఒక పసుపు జెండా ఎగురుతూ కనిపిస్తుంది. దీనిలోని ఎరుపు గుర్తు జగాన్నాథుడు ఆలయంలోనే వున్నాడని సూచిస్తుందని భావిస్తారు. పూరీ ఎంతటి ప్రసిద్ధ క్షేత్రమంటే, ఇప్పటి వరకూ ప్రతి హైందవ మతాచార్యుడూ ఈ క్షేత్ర దర్శనం చేశారు. ఒక్క మాధవాచార్యులు తప్ప.. ఈ క్షేత్రాన్ని ప్రముఖ ఆచార్యులందరూ దర్శించారు. ఆదిశంకరాచార్యులు ఇక్కడ గోవర్ధన మఠాన్ని స్థాపించారు. అలాగే రామానుజాచార్య, నింబర్కాచార్యలతో పాటు గుడియ వైష్ణవ మతానికి చెందిన అనేక మఠాలను ఇక్కడ చూడవచ్చు. శ్రీపాద వల్లభాచార్య కూడా పూరీని సందర్శించినప్పుడు.. ఇక్కడ తన భైఠకాన్ని ఏర్పరుచుకున్నారు. గురునానక్, కబీర్, తులసీదాస్ లు కూడా ఈ స్థలాన్ని దర్శించిన ఆధారాలున్నాయి. ఇలాంటి విశేషాలకు తోడు ఇప్పుడు రత్నభాండాగారం తోడయ్యింది. దానిని వెలికితీస్తే కోట్ల రూపాయల సంపద బయటకు వస్తుంది.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మకం...!

- కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరపండి
- ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం పిలుపు



**భద్రాచలం :** రైతు రుణమాఫీ చారిత్రాత్మకమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయంతో రైతులు రుణం బాధల నుంచి విముక్తి అవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే శ్రీ పొదెం వీరయ్య గారు పేర్కొన్నారు. ఈ నెల 18 తేదీ సాయంత్రంలోగా రైతుల రుణ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని వెల్లడించారు. రైతు రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు రుణమాఫీ లబ్ధిదారులతో రైతు వేదికల్లో సంబరాలు జరుపుతున్న ఈ నేపథ్యంలో...జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని 'పొదెం' పిలుపునిచ్చారు.రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ అని, ఇదే విషయాన్ని కాంగ్రెస్ శ్రేణులు వాడవాడలా చాటి చెప్పాలని సూచించారు. రైతు రుణమాఫీ సంబరాలను పెద్ద ఎత్తున చేపట్టాలని పొదెం పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షల కనుగుణంగా ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు పరుస్తూ... ముందడుగు వేస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు

## సైబర్ ఈజ్ టీవీ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**మణుగూరు జూలై 18( నినాదం న్యూస్) :** సైబర్ ఈజీ టివింగ్ నేరాలు చాలా ప్రమాదకరంగా మారడం జరిగిందని ఈ నేరాలు పట్ల విద్యార్థులు అప్రమత్తంతో వ్యవహరించాలని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు. గురువారం మణుగూరు ఐటిఐ కాలేజీలో ఒక సెమినార్ లో పాల్గొని ఆయన ప్రసంగించారు. నేటి సమాజంలో నేరాలు పెరిగిపోతున్నాయని ముఖ్యంగా యువతే ఎక్కువ శాతం బలైపోతున్నారని రవీంద్రారెడ్డి అన్నారు. సైబరు క్రైమ్ ఈజీ టివింగ్ పట్ల యువతి యువకులు అప్రమత్తంగా ఉండాలని లేదంటే మారిన చట్టాలు ప్రకారం భవిష్యత్తు సర్వనాశనం అయిపోతుందని ఆయన యువతి యువకులు అయిన విద్యార్థులను హెచ్చరించారు. ముఖ్యంగా నేరాలు పట్ల యువకులు అవగాహనతో మెలగాలని చదువుతోపాటు చట్టాలను కూడా అభ్యసించాలని డిఎస్పి పిలుపునిచ్చారు. మహిళల పట్ల యువకులు వేధింపులు ముందుగా స్నేహం ఆ తర్వాత అగత్యాలకు పాల్పడటం ఇటువంటి నేరాలుపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సెమినార్ నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నేరాలు చేసే యువకులు విద్యార్థులు శాతం ఈ మధ్యకాలంలో బాగా పెరిగిందని దానికి అనేక రకాల అటువంటి సమస్యలు ఎదురవుతున్నాయని వీటిని ఎదుర్కొనే శక్తి యువతే ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అన్ని రకాల నేర పరిశోధన శాఖలు శోధించిన విషయాల్లో ఎక్కువ శాతం మత్తు పదార్థాలైన గంజాయి హెరెయిన్ డ్రగ్స్ పదార్థాలు వాడకాలపై నిషేధం విధించిన పదార్థాల పై యువకులలో వాడకం పెరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఏ కాలేజీలో ఉన్న ఎక్కడున్నా భయం భక్తితో అభ్యసించిన విద్య విద్యార్థులకు సత్ప్రవర్తనకు మార్గదర్శకంగా ఉండాలని ఆయన సూచించారు. యువతులు కూడా యువకులు చెప్పే మాటలకి లొంగిపోకుండా స్తబ్దతతో వ్యవహరించి యువకులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ మితిమీరిన సమయంలో 100 కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన నేరాలు వేరు జులై ఫస్ట్ నుంచి జరిగే నేరాలు వేరు చట్టాలు ఎంత కఠినంగా ఉన్నాయో ప్రతి ఒక్క యువకులు యువకులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. నేర చరిత్రలో ఇరికి బంగారు భవిష్యత్తు లాంటి జీవితాన్ని యువతి యువకులు కూడా నాశనం చేసుకోవద్దని ఆయన ఈ సందర్భంగా సూచించారు. యువతులు కూడా అబ్బాయిలు పట్ల అప్రమత్తతో మెలుగుతూ వాళ్ళ ప్రవర్తన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నేరాలకు పాల్పడే విద్యార్థులు వారినే కాకుండా వారి తల్లిదండ్రులను కూడా చట్టప్రకారం శిక్ష అర్హులేనని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. నేరాలు చేసిన తర్వాత కేసుల్లో ఇరుక్కొని జైలు జీవితం గడుపుతూ బాధపడితే ఎంత ఘోరంగా ఉంటుందో ముందే ప్రతి ఒక్క విద్యార్థి ఊహించుకోవాలని ఆ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు స్థానిక ఎస్సైలు మేడా ప్రసాదు రంజిత్ కుమారులు విద్యార్థులు యువతీ యువకులు పాల్గొన్నారు.

## పాషా దీక్షకు బిఆర్ఎస్ నాయకులు సంపూర్ణ మద్దతు



**ఆళ్లపల్లి జూలై 18 నినాదం న్యూస్ :** మండల పరిధిలోని జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేస్తున్న 108 రోజుల ఫలహార దీక్షకు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆళ్లపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాయం నరసింహారావు అన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో ఎస్ సిటిలకు ఓటు హక్కు తదితర న్యాయపరమైన హక్కుల కోసం దీక్ష చేస్తున్న పాషాను ఈ సందర్భంగా పాయం అభినందించారు. ప్రస్తుత పరిస్థితులలో ఫలాలతో దీక్ష చేయడం అనేది చాలా కఠినమైన విషయమని పరుల కోసం ఇలా పాటుపడడం చాలా అరుదైన విషయమని అధ్యక్షులు నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, నడిమిగూడెం మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కొమరం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి**



**ఖమ్మం జులై 18, ( నినాదం న్యూస్):**
రైతు నేస్తం రుణమాఫీ సంబరాల్లో భాగంగా ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం రైతువేదికలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి వెంకటాయపాలెం గ్రామానికి చెందిన రైతు కుటుంబక సీతారాం తో ముఖాముఖి మాట్లాడారు రుణమాఫీ ద్వారా రైతులు పొందిన లబ్ధిని సంతోషాన్ని రైతులు ముఖ్యమంత్రి కి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజామిల్ ఖాన్ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వర్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల జిల్లా ఉద్యానవన అధికారి రమణ పిఎసిఎస్ వివి పాలెం చైర్మన్ సైదు బాబు ఎంపీటీసీ హనుమంతరావు పిఎసిఎస్ రఘునాథపాలెం అధ్యక్షులు తాతా రఘురాం రైతు సంఘం నాయకులు నల్లమల వెంకటేశ్వర రావు గుత్తా వెంకటేశ్వర్ రావు ఖమ్మం డివిజన్ సహాయసంచాలకులు శ్రీనివాస్ రావు డి ఎ వో ఆఫీస్ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి సరిత గారు మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సోదరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**- వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**ఖమ్మం, జూలై 18, ( నినాదం న్యూస్):** రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్, డిప్యూటీ సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి, ఇతర మంత్రి వర్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని, రెండవ విడతలో లక్షన్నర వరకు, మూడవ విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని, 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో వి. వెంకటాయపాలెం రైతు సీతారాం తో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఎన్ని ఎకరాల భూమి ఉన్నది, ఎంత రుణం తీసుకున్నది, పిల్లలు, ఎం చదువుతున్నది, రుణమాఫీ ఎలా అనిపిస్తుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం నష్టం వచ్చినట్లు, రుణమాఫీ తో తిరిగి వ్యవసాయం చేయడానికి అవకాశం కల్గినట్లు తెలిపారు. తనలాంటి యువరైతులు వ్యవసాయం వైపు మల్లేలా రుణమాఫీ సహకరిస్తున్నదని తెలిపారు.రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, ఉద్యానవన శాఖ అధికారి వెంకట రమణ, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాయల చంద్రశేఖర్ మృతికి సిపిఎం సంతాపం

**-నివాళులర్పించిన పోతినేని, నున్నా**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 18(నినాదం న్యూస్):**
ఖమ్మం : సిపిఐ (ఎం.ఎల్.) మాస్లైన్ కేంద్ర కమిటి సభ్యులు, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ అకాల మృతికి సిపిఎం జిల్లా కమిటి సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. గురువారం ఎం.ఎల్. పార్టీ ఆఫీసులో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయల చంద్రేశేఖర్ అకాల మరణం ప్రజా ఉద్యమాలకు, ముఖ్యంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు తీరని లోటని అన్నారు.సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు రాయల చంద్రశేఖర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాల్లో పోరాటాల్లో కలిసి పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, పి.సోమయ్య, ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, నవీన్‌రెడ్డి, విష్ణువర్ధన్ తదితరులున్నారు.

**తమ్మినేని సంతాపం:**

సిపిఐ (ఎం.ఎల్.) మాస్లైన్ కేంద్ర కమిటి సభ్యులు, రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ అకాల మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపం, కుటుంబానికి సానుభూతిని ఒక ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి పాల్గొన్నారని గుర్తు చేశారు. చివరికంటూ కమ్యూనిస్టుగా వుంటూ 50 ఏండ్ల పాటు కమ్యూనిస్టు ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్మించి నాయకత్వం వహించారని గుర్తు చేశారు.

## ఇల్లందులో నాకాబంది



**ఇల్లందు, జూలై 18 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని సుభాష్ నగర్ పంచాయితీ ఆజాద్ నగర్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాలతో డిఎస్పి చంద్రభాను నేతృత్వంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ గురువారం తెల్లవారుజామున నాకాబంది నిర్వహించారు.దాదాపు 50 వాహనాలను,అపరిచిత వ్యక్తులను చెక్ చేశారు.కొత్త చట్టాలపై అవగాహన కల్పించి డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్ నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా విధించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..కాలనీలోకి కొత్త వ్యక్తులు,అనుమానితులు ఎవరైనా వస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు.కాలనీ యువకులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో బంగారం ఎస్ ఐ,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ జెండా.. పేద ప్రజలకు అండ





**ఇల్లందు,జూలై18(నినాదం న్యూస్):**
టీడీపీ జెండా..పేదలకు అండ అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. గురువారం ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణలు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.దివంగత నేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మరో మారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభసందర్భమన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ జిల్లాలో ఇల్లందు నియోజకవర్గంలో ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ముద్రగడ వంశీ,నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.అతి త్వరలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ బలోపేతంకానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్క కార్యక్రమాల్లో అందరిని కలుపుకొని వెళ్తామని భరోసా కల్పించారు.మహబూబాబాద్,ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షులు కొండపల్లి రామచంద్ర రావు,వాసిరెడ్డి రామనాథం,పాలేరు,అశ్వరావుపేట,పినపాక నియోజకవర్గ ఇన్చార్జులు కరుణాకర్,స్వామి,నారాయణ,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పారావు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బాబు,నాయకులు కోటేశ్వరరావు నరసన్న, శ్యామ్, సత్యనారాయణ,గోపాలకృష్ణ,కొబ్బరి శివ, కడారి నటరాజ్,జానీ,విజయ,జ్యోతి, శ్రీను,రమేష్,కమలాకర్, రాంబాబు,సత్యం,రామారావు,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## బొల్లి రాజుకు 'మడత' పరామర్శ

**ఇల్లందు, జూలై 18(నినాదం న్యూస్):**



ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన అభిమాని,పట్టణానికి చెందిన బొల్లి రాజును గురువారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పరామర్శించారు. తక్షణమే మెరుగైన వైద్య చికిత్సను అందించాలని వైద్యులకు సూచించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకొని భరోసా కల్పించారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పు:నరుద్ధరణపై ఎంపీ రేణుకా చౌదరికి ఐజేయు వినతి



**ఖమ్మం జులై 18, ( నినాదం న్యూస్):**
జర్నలిస్టులకు గతంలో ఉన్న రైల్వే రాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించాలని టి యు డబ్ల్యూ జే ఐజేయు ఆధ్వర్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి వినతి పత్రాన్ని అందజేశారు. కోవిడ్ కి ముందు దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యుల కు రైల్వే ఛార్జీలో 50 శాతం రాయితీ ఉండేదని, కోవిడ్ అనంతరం ఆ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని టీ యూ డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నాయకులు రేణుకా చౌదరికి విన్నవించారు. త్వరలో జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఈ విషయంపై రాజ్యసభలో మాట్లాడి కేంద్రంపై వత్తిడి తీసుకొచ్చి రైల్వేచార్జిలో జర్నలిస్టు కుటుంబ సభ్యులకి 50 శాతం రాయితీ ని పునరుద్ధరింపజేసేందుకు కేంద్రం పై వత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు ,జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ,టియూడబ్ల్యుజే నగర అధ్యక్షులు మైసా పాపరావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, ఏలూరి వేణుగోపాల్,జి. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం జిల్లాలో రైతులు ఘనంగా సంబరాలు

- 2 లక్షల రుణమాఫీ పై రైతుల హర్షం.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**ఖమ్మం జులై 18, ( నినాదం న్యూస్):**
ఖమ్మం జిల్లాలో రైతులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. గురువారం ఆయా గ్రామాల్లో రైతులు అందరూ కలిసి పండగ వాతావరణం తల దున్నే రీతిలో సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుమాఫీని అమలు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీని అమలు చేయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సొసైటీ బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతుల జాబితాల ప్రకారం వారి వారి ఖాతాల్లో అట్టి రుణాన్ని జమ చేయడం జరిగింది. అందుకు అనుగుణంగా సొసైటీలు, బ్యాంకుల్లో రుణం తీసుకున్న రైతుల పేర్లను గ్రామాల వారిగా తెలియపరిచే విధంగా జాబితాను పొందుపరిచారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పొందిన రైతుల వివరాలు సైతం ప్రతి గ్రామపంచాయతీలో అందుబాటులో ఉంచడం జరిగింది.
- రైతు ప్రభుత్వంని రేవంత్ రెడ్డి నిరూపించారు..

- తమ్మినేని వెంకటేశ్వర్లు,( మాజీ సర్పంచ్, చింతగుర్తి, రఘునాధపాలెం ) ఈ ఎన్నికల్లో రైతు ప్రభుత్వం రాబోతుందని అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడం సంతోషంగా ఉంది. గ్రామాల్లో రైతుల కళల్లో సంతోషం నింపుకొని ఉన్నారు. గత ప్రభుత్వాలు కేవలం ఓట్లు కోసమే వాగ్దానాలు చేసి అటు పిమటా అమలు చేయకుండా కాలయాపన చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మరోసారి రైతు పక్షాన నిలబడి వారికి భరోసా ఇస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ముదిరాజ్‌ల పాత్ర కీలకం



**కారేపల్లి, జూలై 18 (నినాదం న్యూస్):**
రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ముదిరాజ్ లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ ల మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రావుల హనుమంతరావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ముదిరాజ్ ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ముదిరాజ్ ల పాత్ర సైతం కీలకంగా ఉందన్నారు. ముదిరాజుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి విద్య తప్పనిసరిగా ఉండాలన్నారు. నైపుణ్యం ఉన్న సరైన రిజర్వేషన్ల లేమితో విద్యలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం బీసీడీ గా రిజర్వేషన్ కల్పిస్తున్న ప్రభుత్వం ఎన్నికల హామీలలో ప్రకటించిన విధంగా బీసీఏ లో ముదిరాజులను చేర్చాలని తద్వారా ఆర్థికంగా, విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లభించి ముదిరాజుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని త్వరితగతిన కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల రూపాయల నిధిని కేటాయించి ఆ మొత్తాన్ని ముదిరాజుల అభివృద్ధి కోసం ఖర్చు చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. ముదిరాజుల జీవన భృతి అయిన చెరువులు, కుంటలు పై పూర్తిస్థాయిలో హక్కులు కల్పించే విధంగా చట్టం చేయాల న్నారు. మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాలు చేపట్టి 75 శాతం సబ్సిడీ తో అవసరమైన పరికరాలన్నీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ మామిడి వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రతనపు రామనాథం, నార్ల మాల్సూర్, రాంబాబు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం, జూలై 18, ( నినాదం న్యూస్):**
లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న యువతీ, యువకులతో సమస్యలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్ ను అనుసరించాలని ఆయన అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆయన అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేరుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనికావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. చదువుతో పాటు అరగంట ఆటలు, వ్యాయామానికి ఖచ్చితంగా కేటాయించాలన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి స్పీకర్ హామీ

**- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన చైర్పర్సన్ దంపతులు**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 నినాదం న్యూస్ :** వికారాబాద్ మునిసిపల్ అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు చిగుళ్లపల్లి మంజుల రమేష్ లు వినతి పత్రం అందజేశారు, వారి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన స్పీకర్ అతి తొందరలో వికారాబాద్ అభివృద్ధికి కావాల్సిన నిధులు సమకూర్చబోతున్నామని స్పష్టమైన హామీ ఇచ్చినట్టు త్వరలో వికారాబాద్ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చైర్ పర్సన్ దంపతులు తెలియజేశారు.

## రెడీమిక్స్ డ్రైవర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**-సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, జులై 18 (నినాదం న్యూస్) :**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ గండి మైసమ్మ చౌరస్తా దగ్గర బుధవారం రాత్రి రెడీమిక్స్ డ్రైవర్ పట్ల అనుచితంగా ప్రవర్తించిన జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ యాదగిరి, కానిస్టేబుల్ మహేష్ ల ను సస్పెండ్ చేయాలని జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ముందు గాంధీనగర్ ప్రాంత డ్రైవర్లు ఆందోళన చేపట్టారు. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ డ్రైవర్లు నిర్వహించిన ఆందోళనలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. రెడీమిక్స్ డ్రైవర్లు చేపట్టిన ఆందోళన సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్సై, కానిస్టేబుల్ రెడీమిక్స్ డ్రైవర్ పట్ల చాలా దురుసుగా ప్రవర్తించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ దాడి చేయడం మంచి పద్ధతి కాదని వాపోయారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా అంటూ రెడీమిక్స్ డ్రైవర్ పట్ల ప్రవర్తించిన ఎస్సై, కానిస్టేబుల్ పై చర్య తీసుకోవాలని జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. రానున్న రోజులలోనైనా డ్రైవర్లను మర్యాదగా సమాజంలో పౌరులుగా చూడాలని సమాజ అభివృద్ధిలో డ్రైవర్ పాత్ర చాలా గొప్పదని పేర్కొన్నారు. అలాంటి డ్రైవర్లను నోటికి వచ్చినట్టు తిట్టడం కొట్టడం సరైన పద్ధతి కాదని ప్రజలకు కావలసిన అన్ని వస్తువులను గమ్యస్థానాలకు చేరుస్తున్నది డ్రైవర్లే అని డ్రైవర్ లేనిదే సమాజం మనుగడ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు నాయకులు బాసని, ఉమేష్ రెడ్డి, ముఖేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.
పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలిలి

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేవెళ్ల ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా


- లేనిపక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తాం
- ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్‌కుమార్



**చేవెళ్ల జులై 18(నినాదం న్యూస్):**
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ చెవుల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8214 కోట్లు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని రంగారెడ్డి జిల్లాలో దాదాపు 730 కోట్లు బకాయి ఉన్నాయని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు ఈ మధ్యన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జేఎన్టీయూలో మాట్లాడుతూ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల చేస్తామని చెప్పిన మాటలు చెప్పడం కాదని తక్షణం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని అన్నారు పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని కళాశాల యాజమాన్యాలు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల నాయకులు సమీర్ చందు నిఖిల్ ఆదిత్య సందీప్ మనీ నవీన్ చరణ్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, అధికారులు

**కోడంగల్ జులై 18 నినాదం న్యూస్:**



రైతు రుణమాఫీ సందర్భంగా గురు వారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (ముఖాముఖి) కార్యక్రమంలో భాగంగా కోడంగల్ మండల పరిధిలోని పర్సాపూర్ రైతువేదిక లో మండల అధికారులు, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో మాట్లాడుతుంటే తెరపై చూసి, విని రైతులు ఆనందించారు. రైతులతో ముఖ్యమంత్రి మాట్లాడడం, రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్, తహసీల్దార్ విజయ్ కుమార్,ఏఓ, ఏఈఓ లు, కౌన్సిలర్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, నందారం ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలు బతికే జవహర్‌నగర్‌కు రక్షణలేకుండా పోయింది

- కుక్కల దాడిలో బాలుడు మరణించడం నన్నెంతో కలిచివేసింది
- ముఖ్యమంత్రికి బాధిత కుటుంబాన్ని పరామర్శించే సోయే లేదు
- పేదల జీవితాలపై మున్సిపల్ అధికారులకు పట్టింపేలేదు.
- బాలుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్
- 'అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాకు కార్పొరేషన్
- 'గంజాయి ఆగడాలు, పిచ్చికుక్కల బెడదను తరిమికొట్టాలి
- సీఎంకు అవగాహన ఉన్న జవహర్ నగర్‌పై పట్టింపేది
- మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్



**కాప్రా / జవహర్ నగర్, జులై 18: నినాదం న్యూస్ :**
జవహర్ నగర్ లో పేద ప్రజలే నివసిస్తారని, ఇళ్ళల్లో పారిశుద్ధ్య పనులు, మేస్త్రీలు, అడ్డా కూలీలే జీవనం వెళ్ళదీస్తారని, ఇలాంటి పేదలు బ్రతికే జవహరనగర్కు రక్షణలేకుండా పోయిందని, గంజాయి ఆగడాలు, పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తున్న ప్రభుత్వంపట్టించుకోక పోవడం దుర్మర్గమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ విమర్శించారు. జవహర్ నగర్ కార్పొరేషన్ ఆదర్శ నగర్ కాలనీలో కుక్కల దాడిలో మరణించిన బాలుడు విహాన్ కుటుంబసభ్యులను ఫోన్లో పరామర్శించి, సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో గురువారం మల్కాగిజిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించకుండా సీఎం రేవంత్రెడ్డి ప్రకటనలకే పరిమతం కావడం సిగ్గుచేటని, బాధిత కుటుంబసభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరికి ఎంపీగా ప్రాతినిధ్యం వహించాడని, జవహర్ నగర్ పై పూర్తి అవగాహన ఉన్న పేదల ప్రజల సమస్యలవైపు కన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణలో గంజాయి ఆగడాలు, పిచ్చికుక్కల స్వైర విహారం, శివారులో దొంగల ఆగడాలు పెరిగిపోతున్న ప్రభుత్వం నిమ్మకునిరెత్తినట్టు వ్యవహరిస్తుందని, పోలీసు వ్యవస్థ మొద్దునిద్రలో ఉందని దుయ్యబట్టారు. జవహర్ నగర్ లోని ప్రభుత్వ భూముల్లో చికెన్ సెంటర్ల వ్యర్థాలు, కలేబారలు పడేస్తుంటే కుక్కలకు ఆవాసంగా మారిందని, మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన కమిషనర్ ప్రజలపై కేసులు పెడతామని బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఘట్కేసర్ ఎంపీపీ సుదర్శన్రెడ్డి. జిల్లా అధ్యక్షుడు విక్రమ్రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, కమల్, రాజు, సంతోషుప్త, లికితయాదవ్, సన్నీ. లక్ష్మిరెడ్డి, శ్రావణ్, కాలనీవాసులు నరేందర్ యాదవ్, చిరంజీవి, రాజు, కిషోర్, బూడిద వెంకటేష్,మల్లేష్, రవిచారి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు ఆంక్షలు లేకుండా

# రైతులకు రుణమాఫీ నగదు అందించాలి

- కలెక్టర్ ప్రతీక్ జైన్



**పంజాబ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18 నినాదం న్యూస్:**
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గైడ్ లైన్స్ ప్రకారం చేపట్టిన రైతు రుణ మాఫీ ద్వార జమ అయ్యే ఋణం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ నేరుగా రైతులకు చేరేలా బ్యాంకర్లు, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కాల్లెక్టేట్ కాన్ఫరెన్సు హాలు నందు బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వేల కోట్ల రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తునట్లు అన్నారు. జిల్లాలో 46,633 మంది రైతులకు గాను 256.26 కోట్ల రూపాయలు రైతులకు రుణ మాఫీ లభించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్ట కుండ వారి కాతాలో జమ అయిన రుణమాఫీ రూపాయలను నేరుగా రైతులకే అందేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి రైతు వేదికలో రైతుల యొక్క లిస్టు డిస్ప్లే చేయాలన్నారు. రైతులకు సంబంధించిన 1 బి, అదార్ కార్డు, భూమికి సంబంధించిన్ పాస్ పుస్తకం తదితర డాకుమెంట్స్ తీసుకొని రెనివల్ కోసం బ్యాంకుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామా పంచాయతిలో కూడా రైతులకు సంబంధించి వివరాలతో కూడిన బ్యానర్లు ఏర్పాటు చేయాలనీ వ్యవసాయ అధికారికి ఆదేశించారు. 30 రోజుల పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉండి రైతు రుణమాఫీ రైతులకు చేరేలా చూడాలన్నారు. లిస్టు లో రైతుల పేర్లు లేని యెడల జిల్లా కల్లెక్టేట్ కార్యాలయం నందు రుణమాఫీ సహాయ కేంద్రము టోల్ ఫ్రీ నెంబర్ లకు 9989291049, 9000470989 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్డిఏం యాదగిరి, ఎస్బిఐ రిజినల్ మేనేజర్ పల్లం రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణా గ్రామీణ బ్యాంకు, కోపరేటివ్ బ్యాంకు, ఇతర బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి-నేడు రేవంత్ రెడ్డి

- రైతు రుణమాఫీ కాంగ్రెస్ కే సాధ్యం
- రైతురుణమాఫీ సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు
- రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**కోడంగల్ జులై 18 నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతురుణమాఫీ చేయడంతో కోడంగల్ లో కాంగ్రెస్ శ్రేణులు మరియు రైతులు సంబురాలు జరుపుకున్నారు. భారీఎత్తున బాణాసంచా కాల్చుతూ, రేవంత్ రెడ్డి జిందాబాద్, జై కాంగ్రెస్ వంటి నినాదాలు చేశారు. రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రభుత్వం లో ఏకకాలంలో లక్షరూపాయలు రుణమాఫీ చేశారని, అనంతరం మళ్ళీ నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ కీ శ్రీకారం చుట్టడం,ఆనందదాయకంగా ఉందన్నారు. గత పదేళ్ల పాలనలో రుణమాఫీ చేస్తామని అనేకసార్లు హామీలిచ్చిన కేసీఆర్ రుణమాఫీ చేయడంలో విఫలమయ్యారనీ, రైతులను ఆదుకోవడం లో కాంగ్రెస్ పార్టీకి సాటిలేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని, మాటకు కట్టుబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కోడంగల్ ప్రాంతం మొదటి నుండి వెనకబాటుకు గురైందనీ, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ఈప్రాంతంలో పరిశ్రమలు,వృత్తి విద్యా కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారనీ, వాటికోసం కావాల్సిన భూసేకరణ ప్రక్రియకు రైతులందరూ సహకరించాలని,పరిశ్రమలు, కళాశాల లు ఏర్పాటు తో ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. రైతు రుణమాఫీ పూర్తయిన తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా కు సిద్ధంగా ఉండాలని గత కొన్ని రోజుల కిందట కాంగ్రెస్ ఆరుగ్యారంటీల పై చేసిన సవాలు ను గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పట్టణ అధ్యక్షుడు నయ్యాం,కౌన్సిలర్ శంకర్ నాయక్, పిఏసిఎస్ చైర్మన్ శివకుమార్,సీనియర్ నాయకులు యూసఫ్, సోమశేఖర్,గోడల రాంరెడ్డి, అంజాద్, గౌసన్, బస్వరాజు, దాము, జి.రాము, అశ్ఫక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జులై 18 (నినాదం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూచా తప్పకుండా నెరవేరుస్తుందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ కార్యక్రమం ప్రారంభమైందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం గాజులరామారం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ హామీని నెరవేర్చిందని, రూపాయి రూపాయి పోగేసి ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఒకేసారి 31వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫి చేసి దేశంలోని సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని అన్నారు. తొలి విడత రైతు రుణమాఫీతో 11 లక్షల 50 వేల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన, అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మారెడ్డి, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బొబ్బ రంగారావు, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, మోతె శ్రీనివాస్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు....**
కాంగ్రెస్ నాయకుడు రషీద్ అహ్మద్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గురువారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా రెడ్డి, రషీద్, గుమస్తా మధు, ఖాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకమైంది



**కాప్రా /జవహర్ నగర్, జులై 18:నినాదం న్యూస్:** దేశ చరిత్రతో రైతు రుణమాఫి చారిత్రాత్మకమైనదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతే రాజుగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సదానందం, యువజన విభాగం నాయకుడు మాట్ల వినయ్ కుమార్ , ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, అనంతలక్ష్మి, రజితాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో ప్రజాపాలన... అస్తవ్యస్తం

- 'పరిపాలనలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం
- ' కుక్కల దాడిలో బాలుడి మరణించడం బాధాకరం
- బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటాం
- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**కాప్రా /జవహర్ నగర్, జులై 18: నినాదం న్యూస్:**
జవహర్ నగర్ లో ప్రజా పాలన అస్తవ్యస్తమైందని, కుక్కలదాడిలో బాలుడు మరణించడం బాధాగా ఉందని, పరిపాలన విభాగంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో కుక్కల దాడిలో మృతిచెందిన బాలుడు విహాన్ కుటుంబసభ్యులకు గురువారం వీడియోకాల్ చేసి ఎమ్మెల్యే మల్లారెడ్డి పరామర్శించి, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కనిపిస్తుంది తప్పితే కాంగ్రెస్ పాలనలో కొత్తగా ప్రగతి ఏమీ లేదని, కార్పొరేషన్ లో కుక్కల నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. కూడలి ప్రదేశాల్లో చెత్తను వేయరాదని, మున్సిపల్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలకు పూనుకోవాలని సూచించారు. బాలుడు విహాన్ న్ను కుక్కలు పీక్కుతినడం యావత్ సమాజాన్ని కంటతడి పెట్టించిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో బాధిత కుటుంబసభ్యులకు మాజీ మేయర్ మేకల కావ్య 20వేలు, కార్పొరేటర్ నిహారకగౌడ్ 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, సంగీతారాజశేర్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు సింగన్న బాల్ రాజ్, ప్రసాద్, నర్సింహాయాదవ్, సాధిక్, మేకల రాజు, రఫిక్, మహేశ్, డివిజన్ అధ్యక్షుడు మహేందరాదవ్, నర్సింహా, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ప్రగతికి... కలిసికట్టుగా పనిచేద్దాం

- పాదయాత్రతో... సమస్యలకు పరిష్కారం చూపుతా
- జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం
- అభివృద్ధి పనులకు రూ. 80 లక్షలు కేటాయింపు
- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**కాప్రా /జవహర్ నగర్, జులై 18: నినాదం న్యూస్ :** కార్పొరేషన్ ప్రగతికి కలిసికట్టుగా పనిచేద్దామని, మరోసారి పాదయాత్ర చేసి సమస్యలకు పరిష్కారం చూపుతానని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శాంతి అధ్యక్షతన గురువారం అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ జవహర్ నగర్లో ప్రతి బస్తీలో పారిశుద్ధ్యం పడకేసిందని, గంజాయి, కుక్కల బెడదతో ప్రజల్లో అభద్రతాభావం పెరుగుతుందని అన్నారు. సీజనల్ వ్యాధులు సంభవించే కాలంలో అధికారులు సెలవులు పెడుతూ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోనాల పండుగకు 30 లక్షలు. ప్రతి కాలనీలో కుక్కల బెడదను తగ్గించేందుకు రూ. 50లక్షల నిధులు కేటాయించాలని చెప్పారు. జవహర్ నగర్ లో కలియతిరిగి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపేలా చేస్తానని హామీ ఇచ్చారు. కుక్కల దాడిలో మరణించిన బాలుడి కుటుంబానికి ఆసరయ్యేలా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్మహన్రెడ్డి, ఆర్ఓ ప్రభాకర్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్,మాజీ మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్లు, కోఆప్షసభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

**మహేశ్వరం, జులై 18( నినాదం న్యూస్):**
అఖిల భారత విద్యార్థి సమైక్య ( ఏ ఐ ఎస్ ఎఫ్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సైదాబాద్ ఐ ఓ ఎస్ వరప్రసాద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం లో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, జిల్లా అధ్యక్షులు చైతన్య యాదవ్, సంయుక్తంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుంది. మహిళల విద్యార్థులకు బాత్ రూమ్ శుభ్రంగా లేకపోవడం మూలంగా ఇబ్బందులు పడుతున్నారు. క్లాస్ రూంలో కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో నేల పైననే కూర్చొని పాఠాలు వినాల్సి వస్తుంది.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

## భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 18 నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయశాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రైతు రుణ మాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవుతుందని తెలిపారు. రెండవ విడత ఈనెల 31 నుండి ప్రారంభం అవుతుందని అన్నారు.బ్యాంకర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరవాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు.బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండులక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 09 వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకుని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు.గ్రామ, మండల, జిల్లా స్థాయి లో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాభితా వ్యవసాయ శాఖ ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందని అన్నారు. బ్యాంకుల్లో రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రుణమాఫిలో సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి,వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి రోల్‌మోడల్ జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18 ( నినాదం న్యూస్)** సూర్యాపేట జిల్లా నుండి మూడవ సారి హ్యాట్రిక్ విజయం సాధించిన గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అభివృద్ధికి రోల్ మోడల్ అని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. .గురువారం జిల్లా కేంద్రంలోని సంతోష్ బాబు విగ్రహం వద్ద గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు క్యాంపు కార్యాలయంలోభారీకేకును కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ తాహెర్ పాష,పట్టణ కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, బత్తుల జానీ యాదవ్, దుర్గయ్య ,మచ్చ రాము, గుంజ శ్రీను, సాయి, నవీన్ ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు...



**హుజూర్ నగర్, జూలై 18(నినాదం న్యూస్ ):** మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి లు మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి మంత్రిగా ఉన్న కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను వేలకోట్లతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఆయన దేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పచ్చిపాల ఉపేందర్, ములకలపల్లి రాంబాబు, అలీ, జడ అంజి, చంద్రమౌళి, కొండారెడ్డి, భాస్కర్ రెడ్డి, పారేపల్లి నరసింహారావు, శ్రీనివాస చారి, లక్క వెంకన్న ,పంగ నరసింహారావు , మెరుగ గురవయ్య, జూలకంటి రామలక్ష్మమ్మ,ఆవుల గురవయ్య, గొబ్బి రాము,రత్న శ్రీ, చంద్రగిరి రాము తురక నరసింహారావు, సోమ పంగు రవి, దగడగోపి , కష్టాల రామకృష్ణ, సిగ సత్యనారా యణ, దుండిగల మల్లేష్, పల్లె సంతోష్ రెడ్డి, రాజు, వేముల వీరాంజి, వినాయక రావు, బాల సైదా, వేముల అఖిల్, తమ్మిశెట్టి జయరాం , కారింగుల చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రుణమాఫీ ప్రక్రియ గురువారం నుండి ప్రారంభం



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 18 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చి స్వీట్లు పంచిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని, ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగి%శీ%దని,అందులో భాగంగా నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి విడతగా రైతులకు లక్షలోపు రుణమాఫీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 57 వేల 129 మంది రైతులకు 249 కోట్ల 61 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షరుణ మాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి కి ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్లు,పాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు,బ్యాంక్ ఉద్యోగులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి రోల్‌మోడల్ జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 18 ( నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా నుండి మూడవ సారి హ్యాట్రిక్ విజయం సాధించిన గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభివృద్ధికి రోల్ మోడల్ అని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ అన్నారు. .గురువారం జిల్లా కేంద్రంలోని సంతోష్ బాబు విగ్రహం వద్ద గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ తాహెర్ పాష,పట్టణ కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, బత్తుల జానీ యాదవ్, దుర్గయ్య ,మచ్చ రాము, గుంజ శ్రీను, సాయి , నవీన్ ఇతరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు రాజీనామా చేయాలి:ఎంపీ చామల

**- తుంగతుర్తి నియోజకవర్గంలో 17251 రైతులకు మాఫీ**

**- తుంగతుర్తిని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తం ఎమ్మెల్యే మందుల సామేల్**



తుంగతుర్తి,జులై 18(నినాదం న్యూస్):రైతు రుణమాఫీలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం నగరం మండలం వర్ధమాను కోట గ్రామంలో రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్ ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు.అనంతరం మందుల సామేల్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో 17251 రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ వర్తించిందని అన్నారు.గత ప్రభుత్వంలో రైతుల రుణమాఫీ కోసం ఏళ్లుగా ఎదురు చూశారని తెలంగాణ దొంగల పాలు అయిందని అన్నారు.రుద్రమ్మ చెరువు ని రిజర్వాయర్ గా చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశానని తుంగతుర్తి నియోజకవర్గంలో 221 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి తుంగతుర్తికి పరిశ్రమలు తెచ్చి తుంగతుర్తి యువతకు ఉపాధి కల్పించాలని మంత్రి శ్రీధర్ బాబుని కలిశానని చెప్పారు.

**హరీష్ రావు రాజీనామా చేయాలి:ఎంపీ చామల**


ఆగస్టు 15 వరకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తా అన్న విషయం మర్చిపోవద్దు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారు.నేడు రైతు రుణమాఫీ కూడా విజయవంతంగా చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రుణమాఫీ చేస్తా అని మొండి చేయి చూపించారు.గత ప్రభుత్వ నాయకులు దోపిడీ మాత్రమే చేశారే తప్ప ఏనాడూ కూడా రైతుల గురించి ఆలోచన చేయలేదు.హరీష్ రావు అన్న మాటను నిలబెట్టుకోవాలి.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం.మీ లాగ ప్రజలను మోసం చేసే ప్రభుత్వం కాదు.ఇక బీఆర్ఎస్ నాయకులు చెప్పుకునేది ఏం లేదు.ఇప్పటి వరకు రుణమాఫీ చేస్తే రాజీనామాలు చేస్తా అన్నారు.నేటితో రైతుల కలనేరవేరింది.మీరు రాజీనామా చేయడమే మిగిలింది.తరువాత జాబ్ క్యాలెండర్ పైనే ప్రజా ప్రభుత్వం దృష్టి.రుణమాఫీ చేసిన ప్రజాప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లతా,తహసీల్దార్ బ్రహ్మయ్య,ఎంపిడిఓ దార శ్రీనివాస్,వ్యవసాయ అధికారి గణేష్,పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి,సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎల్మకంటి సోమయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్,నాయకులు,కడియం పరమేశ్వర్,బండగొర్ల జనార్ధన్,తోట జయమ్మ,వేముల రామ్మూర్తి నాయకులు మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**కోదాడ టౌన్, జులై 18( నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోదాడ ఎం వీ ఐ జిలాని, మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోకు లు అన్నారు. గురువారం మై హోమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మై హోమ్ ఎస్టేట్లో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్, . భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్ రావు, బాలు, ప్రవీణ, పోలీసులు.డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిల్లు పంపిణీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 18(నినాదం న్యూస్)** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో అలిమ్కో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యాటరీ మోటార్ సైకిల్ వాహనాలను దివ్యాంగుల కు సుమారు 42, 84,000 రూపాయల విలువ గల బ్యాటరీ ట్రై సైకిల్స్, 2,76,000 రూపాయల విలువ చేసి లాప్ టాప్ లను వికలాంగుల విద్యార్థులకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తో కలిసి పాల్గొని పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్ రెడ్డి, డి డబ్ల్యు ఓ, జిల్లా వికలాంగుల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతుకు రుణ విముక్తి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 18 (నినాదం న్యూస్)** రైతును రుణ విముక్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా ఏడు వేల కోట్ల రూపాయలను రుణమాఫీ నిధులను మంజూరు చేయడంతో గురువారం జిల్లా కేంద్రం తెలంగాణ తల్లి విగ్రహం నుండి కేసారం గ్రామం వరకు భారీ వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని కొనియాడారు . కెసిఆర్ లాగా మాయమాటలు చెప్పి రైతులను మభ్యపెట్టే ప్రభుత్వం కాదని ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసే ప్రభుత్వమని తెలిపారు. ఆగస్టు వరకు రెండు లక్షల రుణమాఫీని చేయనున్నామని అన్నారు .ఈ సందర్భంగా రైతులకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

**రెండు సంవత్సరాల 8 నెలల బాబుకు**

## వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్ స్థానం..



**మిర్యాలగూడ, జూలై 18:-(నినాదం న్యూస్ )**నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన రెండు సంవత్సరాల 8 నెలల బాబు ఓరుగంటి రేయాన్ష్ వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్ స్థానం సాధించాడు. దేశాల పేర్లు జంతువుల పేర్లు పక్షుల పేర్లు అంతరిక్షంలో ఉన్న గ్రహాల పేర్లు జనరల్ నాలెడ్జి ప్రశ్నలకు సమాధానాలు జాతీయ చిహ్నాలు 15 నిమిషాలలో 150కి పైగా సమాధానాలు చెప్పి రికార్డు సాధించాడు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిచే మెడల్, సర్టిఫికెట్ తీసుకున్నారు. వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం పట్ల తల్లిదండ్రులు ఓరుగంటి రూప రేణుక, పవన్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

## రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

- **ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి**



**కేసముద్రం జూలై 18 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణ మాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్, రైతులతో కలిసి గురువారం కేసముద్రం మండలం అంబేద్కర్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల సందర్భంగా ప్రజలకు, రైతులకు చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈరోజు నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రి య ప్రారంభం అయినది తెలిపారు. మొదటి విడతగా రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించే సందర్భంగా గ్రామ గ్రామాలలోని రైతులు సంతోషాలతో సంబరాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షరుణమాఫీ చేస్తున్న సందర్భంలో రేవంత్ రెడ్డికి మహబూబాద్ జిల్లా మరియు కేసముద్రం మండల ప్రజల తరపున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి, ధస్రురీ నాయక్, మాజీ సర్పంచ్ సాంబయ్య, చిన్న వెంకన్న, మాజీ ఎంపిటిసిలు సర్పంచులు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత: ఎంవీఐ జిలాని



**కోదాడ,జూలై 18(నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోదాడ ఎంవీఐ జిలాని. మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోకులు అన్నారు. గురువారం మైహోమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మై హోమ్ ఎస్టేట్లో వనమాహో త్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్, భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్ రావు ,బాలు, ప్రవీణ, పోలీసులు,డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు

## వృత్తి విద్య సర్టిఫికెట్ కోర్సులకు ఆహ్వానం

**లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్**



**కోదాడ,జూలై 17(నినాదం న్యూస్):** 2024-25 విద్యా సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియేట్ వొకేషనల్ ద్వారా సర్టిఫికేట్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది అని లక్ష్య ఎడ్యుకేషన్ అకాడెమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.తమ అకాడమీ లో కొర్సులు ల్యాండ్సర్వేయర్(6నెలలు) ,బ్యూటిషన్ (6నెలలు), ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్(12 నెలలు ) ,కోర్స్ కోర్సులకు విద్య సంవత్సరానికి అడ్మిషన్లు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి పాసైన వారు, ఆ పై చదివిన వారందరికీ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ల్యాండ్ సర్వేర్ కోర్సులకు బ్యూటిషన్ మరియు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. స్వల్పకాలిక వృత్తి విద్య కోర్సులకు ప్రవేశాలు విడుదల ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు. స్వల్పకాలిక కోర్సులు పూర్తిచేసి ప్రభుత్వ , ప్రైవేటు సంస్థలు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు పొందవచ్చన్నారు. అడ్మిషన్ కావాలనుకున్నవారు అడ్మిషన్ల కి చివరి 30 వరకు వున్నదని పూర్తి సమాచారం కొరకు 9542107771 7981528312 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

**రుణమాఫీతో కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని**

## ప్రజలకు అర్థం అయ్యింది..

**వరంగల్ డిక్లరేషన్ ను నెరవేర్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు**


**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు**



**కేసముద్రం, జూలై 18, (నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రుణ మాఫీ చేయటం తో వారి చిత్రపటానికి పాలాభిషేకం మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు చేశారు, ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ అంటేనే రైతు పక్షపాతి అని, ఆ విషయం రుణ మాఫీ తో తేలిపోయింది అని తెలిపారు.ఈ సందర్భంగా కేసముద్రం పట్టణం పరిధిలో గాంధీ సెంటర్ నందు పట్టణ అధ్యక్షులు రావుల మురళీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని పాల అభిషేకం చేశారు.నాగేశ్వరావు ఇంకా మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా చేస్తున్న ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కి, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వోలం రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, ఎండీ అయుబ్ ఖాన్, బదవత్ శంకర్, ఎండీ తాజొద్దీన్, ఎండీ రషీద్, అల్లం నిరంజన్, బాధావత్ సుమన్, ఎండీ నవాజ్ అహ్మద్, కమల్, ఎలేందర్, నరేష్, తోట అఖిల్, ఎండీ సమీర్, అరుణ్, హరి కృష్ణ, అజిత్ రెడ్డి, ముజ్జు, ఎండీ నయీం, ఆగే చిన్న వెంకన్న, దాస్యం లక్ష్మణ్, పిల్లి రమేష్, విక్కి, సుందర్ వెంకన్న, మల్లయ్య,రామచంద్రు, బాల్మోహన్, నరసింహారెడ్డి, మల్సూర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రుణ మాఫీతో నూతన ఒరవడి

**సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**



**హుజూర్ నగర్, జూలై 18(నినాదం న్యూస్ ):** రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడి సృష్టించిందని సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 31 వేల కోట్ల రుణ మాఫీ చేయడం చారిత్రాత్మకం అన్నారు. రుణమాఫీ తో రాష్ట్రంలో 11.50 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో మారు రైతుల పక్షపాతి,పేదల ప్రభుత్వము అని రుజువు చేసుకుందన్నారు . అర్హులైన ప్రతి రైతుకు, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణం మాఫీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, రైతు సంఘం పట్టణ కార్యదర్శి మామిడి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

## రైతు వేదికలో రైతు రుణమాఫీ సంబరాలు: ఎమ్మెల్యే మెగా రెడ్డి








**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 18 (నినాదం న్యూస్)** రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల చేయనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు గుడిపల్లి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్నామని మరో రెండు రోజుల్లో గుడిపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు గురువారం ఆయన గుడిపల్లి రిజర్వాయర్ ను సందర్శించి ఇప్పటికే ఆల్మట్టి నారాయణపూర్ గేట్లు ఎత్తడంతో జూరాల ప్రాజెక్టుకు నీటి తాకిడి భారీగా పెరిగిందని జూరాల గేట్లు ఎత్తిన అనంతరం గుడిపల్లి నుంచి సాగునీరు విడుదల అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు సాగునీటిపరంగా అన్నదాతలు ఎవరు అధైర్య పడద్దని అవసమైతే సొంత నిధులతో కెనాల్కు మరమ్మత్తులు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు ఈ సందర్భంగా గుడిపల్లి రిజర్వాయర్ వద్ద ఉన్న సమస్యలకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి రేవల్లి మండలం చెన్నారం గ్రామ రైతుల వేదికలో ఏర్పాటుచేసిన రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి గ్రామానికి రావడంతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి రుణమాఫీ సందర్భంగా నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు రేవల్లి మండల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సందర్శన రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. ఆయన హాస్పిటల్లో స్థితిలో వ్యవస్థకు చేరిన గదులను పరిశీలించి వాటి పటిష్టతకు కావాల్సిన చర్యలు చేపడతా మని పేర్కొన్నారు ఆసుపత్రిలోని వైద్యుల వివరా లను రోగులకు అందించే సేవల వివరాలు సైతం ఆయన వైద్యుల నుంచి అడిగి తెలుసు కున్నారు సాధ్యమైనంత తొందరగా ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కావల సిన చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు పర్వతాలు మాజీ ఎంపీపీ సభ్యశీలా రెడ్డి నాయకులు జైపాల్ రెడ్డి అచ్యుత రామారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కుక్కల బెడద నుంచి నగర వాసులను కాపాడండి



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం న్యూస్) :** నగరంలో కుక్కల బెడద రోజురోజుకీ పెరుగిపోతుందని చిన్నపిల్లల పైన, పెద్ద వాళ్ళ పైన, బైకులపై వెళ్తున్న వాళ్లపైన దాడులకు పాల్పడుతున్నాయని వాటి నుంచి కాపాడాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుజాత మాట్లాడుతూ కుక్కల బెడద నుంచి ప్రజల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని,చ అలాగే వీధుల్లో పిచ్చికుక్కల బెడద విపరీతంగా పెరిగిందని రోడ్లపైన పశువులు ఎక్కడికక్కడ నిలిచి ఉండడం వల్ల వచ్చే పోయే ప్రజలకు అవి తోపులాడుకుంటూ ప్రజలపైకి రావటం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటిని గోశాలకు తరలించి రోడ్లపై ప్లాస్టిక్ తిని పశువులు మరణిస్తున్నాయని, వాటి ప్రాణాన్ని కాపాడాలని కోరారు. అలాగే నగరంలో వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి ఎక్కడికక్కడ గుంతల్లో నీళ్లు నిలిచిపోవడం వల్ల ప్రమాదాలు ఏర్పడుతున్నాయని, నిలిచిన నీళ్ల వల్ల దోమలతో సీజనల్ వ్యాధులు ఎక్కువగా పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు కటారి రాములు. నలవాల నరసయ్య పాల్గొన్నారు.

## సీనియర్‌లు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలి

### విద్యార్థులు స్నేహ భావంతో వుండి సహకారం అందించుకోవాలి.






**కోదాడ,జూలై 18 (నినాదం న్యూస్) :** జూనియర్ కాలేజీలలో కొత్త చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి, వారితో స్నేహభావం తో మెలగాలని కోదాడ ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో గురువారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు వెల్కమ్ పార్టీ నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా కాలేజీ లో చేరే విద్యార్థుల్లో కాలేజీ పట్ల వున్న భయాందోళన లు తొలగించేందుకు, వారు కాలేజీ వాతావరణానికి అలవాటు పడేందుకు వెల్కమ్ పార్టీలు ఉపయోగపడతాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్ కు విద్యా స్ఫూర్తిని అందించాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్ల సలహాలు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కాలేజ్ కు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం కాలేజ్ కు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీ పథకం డబ్బులు రైతు చేతికి అందాలి

## బ్యాంకర్లకు కలెక్టర్ స్పష్టీకరణ



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం న్యూస్) :** రైతులకు లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకం డబ్బులు సంబంధిత రైతుల చేతికి అందాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. మేరకు బ్యాంకర్లు చొరవ చూపుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా తోడ్పాటును అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం రుణ మాఫీ అంశంపై బ్యాంకర్లతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రుణమాఫీ పథకం కింద మొదటగా లక్ష రూపాయలలోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం నిధులను జమ చేయనుందని, దీని వల్ల జిల్లాలో 44469 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని కలెక్టర్ తెలిపారు. మరో పక్షంరోజులలో లక్షన్నర, రెండు లక్షల రూపాయల రుణాలు కలిగిన రైతులకు కూడా రుణమాఫీ నిధులను అందజేయనుందని అన్నారు. రుణమాఫీ కింద ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులను నేరుగా రైతుల విత్ డ్రా చేసు కునేలా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నూ రుణమాఫీ నిధులను పాతబకాయిలు, ఇతర రుణాల కింద మినహాయించు కోకూడదని, ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకుల అధికారులకు తెలియజేయాలని సూచించారు. రుణ మాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయాన్ని పెంపొందిం చుకుని ఈ ప్రక్రియను సాఫీగా నిర్వహిం చి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చూడా లని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తేవా లని, రుణమాఫీ నిధుల కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా, సంయమనంతో వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సంకేత్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చవాన్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

# మహిళల చట్టాలపై అవగాహన సదస్సు






**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 18 (నినాదం న్యూస్)** జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత విభాగం వారు సంకల్ప్ 100 రోజుల ప్రణాళికల కార్యక్రమంలో భాగంగా సఖి కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. , చైల్డ్ లైన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, భరోసా కేంద్రం, సఖి కేంద్రం వారికి మహిళల చట్టాలు రక్షణలు మొదలగు అంశాలపై కెపాసిటీ బిల్డింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహింస నిరోధక చట్టం 2005,భ్రూణ శిశు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధక చట్టం 1994 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, డి హెచ్ డబ్ల్యు జనరల్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సాలోని, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాంబాబు, చైల్డ్ లైన్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ రాజేష్, భరోసా కోఆర్డినేటర్ శిరీష, సఖి కేంద్రం సి ఏ కవిత, కైలాష్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఆల్విన్, కొమ్మ చంద్రశేఖర్, ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ సిబ్బంది శ్రీలక్ష్మి, అరుణ ,జ్యోతి, రేణుక,పార్వతి, రామకృష్ణ, మొగులయ్య సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

# అధ్యాపకుల రిటైర్మెంట్ 65 సంవత్సరాలకు పెంచాలి

## టూటా అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం న్యూస్) :** ఉన్నత విద్యారంగంలో పనిచేస్తున్న విశ్వవిద్యాలయ అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం 60 నుండి 65 సంవత్సరాలకు పదవీవిరమణ వయస్సు పెంచాలని, విశ్వవిద్యాలయాల్లో ఉన్నఅధ్యాపక అధ్యాపకేతర ఖాళీలను వెంటనే రిక్రూట్ చేయాలని టూటా అధ్యక్షులు డాక్టర్ ఏ.పున్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షులు డా. పున్నయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దశాబ్ద కాలంగా పాలకులు ప్రభుత్వ విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నత విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. మానవ వనరుల అభివృద్దే రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా ఉంటుందన్నారు. టూటా ప్రధాన కార్యదర్శి డా.మోహన్ బాబు మాట్లాడుతూ రివైజ్డ్ పేరివిజన్ కమిటీ -2016 ప్రకారం అధ్యాపకులకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయాల లో పనిచేసే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ తీర్మానాలను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి ద్వారా ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు పంపారు. ఈ కార్యక్రమంలో టూటా ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, కార్యదర్శులు డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నీలిమ కోశాధికారి, డాక్టర్ ఈ నాగరాజ్, ఈసీ మెంబర్లు డాక్టర్ ప్రసన్న రాణి, డాక్టర్ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షించాలి

### సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం న్యూస్) :** మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన వివిధ శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వారానికి కనీసం రెండు రోజులు తప్పనిసరిగా మండలాలను సందర్శించాలని, ముఖ్యంగా విద్య, వైద్య రంగాల పనితీరును నిశితంగా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వసతి గృహాలు, ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను గమనించాలని అన్నారు. ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుజాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. వ్యాధులు వ్యాప్తి చెందేందుకు కారణమయ్యే పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ వ్యవస్థను, తాగునీటి సరఫరా తీరుతెన్నులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, హాస్టళ్లలో విద్యా ర్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి, మధ్యాహ్న భోజనం తయారు చేసే వారికి కూడా హెల్త్ చెక్ అప్ చేయించాలని, దీనివల్ల సీజనల్ వ్యాధులు ఒకరినుండి మరొకరికి సంక్రమిం చకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు వీలవుతుందన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించాలని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమం కింద ఆయా యూనిట్లు గ్రౌండింగ్ అవుతున్నాయా అన్నది క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. ఎంపిడిఓలు, మండల అధికారులతో పాటు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులతో వారానికో సారి సమావేశమై మండలాల్లోని అన్ని గ్రామాలలో పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. ప్రభుత్వ బడులలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించి రెండు రోజుల్లోపు నివేదికలు అందించాలని గడువు విధించారు. జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్ కు ఎక్కువగా ఆస్కారం ఉన్నందున, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటేలా చొరవ చూపాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ చేపడితే, గ్రామ పంచాయతీలకు ఆదాయం సైతం సమకూరేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అన్ని మండలాల్లో వనమహోత్సవం లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలని, వచ్చే రెండుమూడు నెలల పాటు ఎంతో అప్రమత్తంగా ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## బోనాల వీడియో సాంగ్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం న్యూస్) :** బోనాల పండుగ ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో అమ్మవారి ఆలయాలలో బోనాలు సమర్పించడం,కులాలకు అతీతంగా కలిసి నిర్వహించే బోనాల పండుగ విశిష్టతను చాటే విధంగా రూపొందించిన వీడియో సాంగ్ ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. గురువారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో ప్రతీక అయిన బోనాల పండుగ వీడియో సాంగ్ ను రూపొందించిన సాయి లహరీ స్టూడియో ద్వారా మొట్టమొదటి అమ్మవారి బోనాల పాటను ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అద్భుతమైన బోనాల ఆడియో రచించిన సింగర్ సాయి లవోలా, అంజలీలను ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నా చేతుల మీదుగా అమ్మవారి పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉందన్నారు. వీడియో షూటింగ్ ఎడిటింగ్ చాలా అద్భుతంగా చేసిన టీం అందరిని అభినందించారు. అమ్మవారి ఆశీర్వాదంతో భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సాయి లవోల ,అంజలి ,క్రాంతికుమార్, కొరియోగ్రాఫర్ తోట ప్రశాంత్, కెమెరా ,వెంకట్ వర్మ , మ్యూజిక్ విజయ్ ఐలేని, ఆర్ట్ డైరెక్షన్ క్రాంతికుమార్,రాజు, ఎడిటింగ్ శ్రీకాంత్ బెజుగం, లవోల స్టూడియో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులకు రుణ మాఫీ వర్తింప చేయాలి




**నిజామాబాద్ ప్రతినిధి, జులై 18 (నినాదం న్యూస్) :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణ మాఫీ చేయడాన్నిహర్షిస్తున్నామని కానీ ఎలాంటి నిబంధన లేకుండ రైతులందరికి రుణమాఫీని వర్తింప చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం ప్రభుత్వాని కోరుతుందని జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. గురువారం మోపాల్ మండల కేంద్రంలో ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రుణాగ్రస్తులైన రైతుల ఖాతాలో రుణ మాఫీ డబ్బులను వేస్తున్నారని, జిల్లాలో సుమారు 1,80,000 పై చిలుకు రైతులు బ్యాంకుల ద్వారా పీఏసీసీఎస్ ల ద్వారా రుణాలు పొందినారని వీటితో పాటు స్వయం సేవ గ్రూపులలో, రైతు మిత్ర గ్రూపుల వద్ద తమ పంటలకు రుణాలు తీసుకున్నారని భూమయ్య అన్నారు. వీరందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరితోపాటు ముఖ్యంగా కౌలు రైతులు పొందిన రుణాలకు కూడా వర్తింప చేయాలని అన్నారు.కౌలు రైతులకు ఏలాంటి భద్రత లేదని, వీరు పంటలకు చేసిన అప్పులు ప్రకృతి కన్నీరు చేయడంలో పంట నష్టపోతే ఎలాంటి పరిహారం వారికి అందక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్న రైతులు అధికమని అన్నారు. అందుకని చిన్న కారు, మధ్య తరగతి రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆగ్గు ఎర్రన్న, గంగాధర్, చిన్నయ్య, సాయిలు పాల్గొన్నారు.

## రుణమాఫీతో ఘనంగా రైతుల సంబరాలు



చింతపల్లి, జూలై 18 ( నినాదం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం రైతుల పంట రుణాలను మాఫీ చేయడంతో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద రైతులు అధిక సంఖ్యలో పాల్గొని రుణమాఫీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి ఆధ్వర్యంలో, ఏ ఈ ఓ లు నరసింహ, మధు, అరుణ, మౌనిక, శ్రీలత, మాధురి, లు కలిసి రైతు వేదికను మామిడి తోరణాలతో, రంగురంగుల పూలతో, రంగవల్లులతో ఎంతో అందంగా అలంకరించారు. అనంతరం స్థానిక ఎక్స్ రోడ్ వద్ద రైతులతో కలిసి వ్యవసాయ శాఖ, పిఎసిఎస్ చైర్మన్ ,సభ్యులు,అధికారులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎక్స్ రోడ్ నుంచి రైతులు భారీ ర్యాలీతో రైతు వేదికను చేరుకొన్నారు. రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో చేసిన ఇష్టాగోష్ఠి ని దృశ్య శ్రవణ ప్రసార మాధ్యమ%శీ% ద్వారా వీక్షించి ముఖ్య మంత్రికి తమ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు తేనీటి విందును అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, డిసిసి ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి ,కార్యదర్శి ఎరుకల వెంకట గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్ల సుధాకర్ రెడ్డి, సీఈవో రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, ఈరటి మల్లేష్, పోల అశోక్ గౌడ్, గోవిందు రవి, పిఎసిఎస్ డైరెక్టర్లు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి ఎమ్మెల్యేకు ఆశాల వినతి



**మిర్యాలగూడ, జూలై 18(నినాదం న్యూస్)** ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డా. మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ సమ్మె కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఆశలకు నష్టం కల్గించే పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వ్యాక్సినేషన్‌లో పని తక్కువ పారితోషకం ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు ఆశా వర్కర్లు చనిపోతే మట్టి ఖర్చులు కింద 50 వేలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన ఆశాలకు పదోన్నతి కల్పించాలన్నారు. ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆరు నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బైరం దయానంద్ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, మండల, దామరచర్ల మండలం నాయకురాలు రమణకుమారి, పద్మ, గౌసియా, శారద, వేములపల్లి ఆశలు విగ్నేశ్వరి, బంగారు గడ్డ వసంత, జయమ్మ, నాగలక్ష్మి, నిర్మల, ప్రకాష్ నగర్ ఆశాలు జ్యోతి, మంగతాయి, అడవిదేలపల్లి జానకమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 629లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడండి

- రూ.60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు శూన్యం.
- ప్రభుత్వ భూమి కాపాడే వరకు మా పోరాటం ఆగదు.
- గాంధీ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**జమ్మికుంట, జులై 18 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణ నడిబొడ్డున ఉన్న సర్వేనెంబర్ 629లో గల ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనపరచుకొని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసిన దళిత సంఘం నాయకులు. గురువారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీ ఎస్మాజీ అధ్యక్షుడు రేణిగుంట్ల సాగర్ ఆధ్వర్యంలో పలువురు దళి త నేతలు నిరసన వ్యక్తం చేశారు. సాగర్ మాట్లాడుతూ సర్వే నెం బర్ 629లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి తన కబ్జాల ఉంచుకొని ఈ స్థలం నాదే అంటూ అతనే కోర్టుకు వెళ్లడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కోట్ల రూపాయల విలువైన స్థలం గత 30 సంవత్సరాలుగా ఒక వ్యక్తి తన ఆధీనంలో ఉంచుకుంటే సంబంధిత రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. ఒక నిరుపేద వ్యక్తి 60 గజాల నివేషణ స్థలం కొరకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన కనికరించని అధికారులు కోట్ల రూపాయల విలువైన భూమి ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని ఆ భూమి నాదే అంటూ తన ఆధీనంలో ఉంచుకుంటే ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన అన్నారు. ఈ విషయమై గతంలో జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆ ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు ఆ వ్యక్తికి తొత్తులుగా మారి సహకరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. గతంలో అధికార పార్టీలో ఉన్న నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ఇదే భూమిపై మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని గగ్గోలు పెట్టిన నాయకులు ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అందరు కలిసి ఆ ప్రైవేట్ వ్యక్తికి వత్తాసు పలికి కోట్లాది రూపాయల భూమి ఆక్రమణకు అందరూ సహాయ సహకారాలు అందించాలని వెంటనే ప్రభుత్వం స్పందించి ఆ భూమిని కాపాడాలని సాగర్ డిమాండ్ చేశారు. ఒకవేళ అధికారులు స్పందించి ఆ భూమిని స్వాధీనం చేసుకోకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో నివేషణ స్థలాల కొరకు గుడిసెలు వేసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై త్వరలోనే కలెక్టర్ ను కలిసి ప్రభుత్వ భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తామని అప్పటికి అధికారులు కాపాడకపోతే ఆ భూమిని కాపాడే వరకు మా పోరాటం ఆపకుండా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. కొంతమంది రెవెన్యూ అధికారుల అండదండలతోనే ఈ తతంగం నడిచిందని వెంటనే ఆ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకొని ఆ స్థానంలో బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల సాగర్ అంబేద్కర్ యువజన సంఘం జమ్మికుంట మండల అధ్యక్షుడు రాచపల్లి సాగర్ మారేపల్లి శ్రీనివాస్ ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు పార్లపల్లి తిరుపతి కండె మహేందర్ జూపాక సమ్మయ్య శివ మైస సాంబయ్య తోపాటు పలువురు దళితులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు కృషి చేస్తుంది

**కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్**



కరీంనగర్, జులై 18(నినాదం న్యూస్ )
ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల రూపాయల రుణమాఫీలో భాగంగా ఈరోజు ఒక లక్ష వరకు రైతుల అకౌంట్లో జమ చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండలం అధ్యక్షులు కామిరెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చామనపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతు సోదరుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ హాజరై పాలభిషేకంలో పాల్గొన్న తర్వాత రైతులతో మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయం తిరుపతి , వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మండల శాఖ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు రైతులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## గుండుదోసకాయల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు.



కరీంనగర్, జులై 18(నినాదం న్యూస్ )
గుండుదోసకాయాల మాలల అలంకరణలో దుర్గాభవానీ అమ్మవారు,అమ్మవారికి ప్రత్యేక హారతులిస్తున్న ఆలయ పూజారులు కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలోభాగంగా గురువారం అమ్మవారిని గుండుదోసకాయల మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గోన్నారు.

## ప్రతి రైతుకు రుణమాఫీ కచ్చితంగా అమలు చేయాలి

**జగిత్యాల కలెక్టర్ సత్య ప్రకాష్**




జగిత్యాల, జూలై 18 (నినాదం న్యూస్) 367 జి.ఓ క్రాప్ లోన్ కట్‌ఆఫ్ డేట్ లోపు ఉన్న ప్రతి రైతులకు రుణ మాఫీ కచ్చితంగా అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రకాష్ సూచించారు. జిల్లా స్థాయి బ్యాంకింగ్ అధికారుల, అగ్రికల్చర్ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. గురు వారం కలెక్టరేట్‌లోని మీటింగ్‌హాల్‌లో ప్రభుత్వ, ప్రవేట్ బ్యాంకింగ్ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం క్రాప్‌లోన్ రుణమాఫీకి సంబం ధించి రుణం తీసుకున్న వారికి రుణ మాఫీ వర్తింపచేయాలని, ప్రతి కుటుంబా నికి ఒక్కరు మాత్రమే అర్హులని ప్రభుత్వం జి.ఓ జారీ చేసిందని, విధి విధానాలు తప్పక పాటించాలని నిర్లక్ష్యం వహించరా దని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. రైతులలో ప్రధానంగా కొందరు ఈ-కెవైసి కానీ వారు ఉన్నా రని, వారికి కూడా ఇబ్బంది కలగకుండా ఈ- కెవైసి చేయించాలని కోరారు. మహిళా శక్తి క్యాంటీ న్లు కూడా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో 300 మంది లబ్ధిదారులు రుణాలు రిజెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు. అలాగే రైతు మిత్ర, కౌలు రైతు అర్హులు కాదాని అధికారులు తెలి పారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ రఘువరన్, ఎల్.డి.యం. రాం కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి వాణి, డిఆర్‌డిఓ సంపత్‌రావు, బ్యాంక్ అధికారులు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతే దేశానికి వెన్నెముక..

- రైతు గురించి ఆలోచించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల,జూలై 18 (నినాదం న్యూస్):** రాష్ట్ర రైతాంగానికి 1 లక్ష రూపాయాల రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వద్ద రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నెల ముందుగానే రుణమాఫీ అమలు చేస్తున్నందున ఈ పథకం ఫస్ట్ ఫేసులో లక్ష రూపాయలు రుణాలను మాఫీ చేశారన్నారు. అన్నం పెట్టే రైతులను అప్పుల ఊబి నుండి ఆశల సాగు వైపు నడిపించేందుకే ఈ రైతు రుణమాఫీ పథకం అమలు చేయడం జరిగిందని వెల్లడించారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ కోరిక అని, ఇది తెలంగాణ చరిత్రలో రైతు సంక్షేమ అధ్యయనంగా నిలిచి పోతుందన్నారు. రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్ల, గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నారని వెల్లడించారు.ఈ దేశంలో అందరి కన్నా ఎక్కువ కష్టపడేది రైతే అని వాళ్ళు పండించడం మానేస్తే మనకి చివరికి అన్నం కూడా దొరకదన్నారు.అలాంటి రైతులను మనము గౌరవించాలన్నారు. రైతు సంతోషమే ప్రభుత్వ సంతోషమని రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, నాయకులు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్,జూలై 18(నినాదం న్యూస్ ):** ఏకకాలంలో రూ.2 లక్షల రూపాయలు రైతు రుణ మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ ల చిత్ర పటాలకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాలాభిషేకం అనంతరం మాట్లాడుతూ ఒకేసారి ముప్పైఒక్కవేల రూపాయల రుణాలను మాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన హామీని అమలు పరచి చూపించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిది అని కోమటిరెడ్డి అన్నారు.ఇప్పటికే వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు ముప్పైవేల కోట్లరూపాయల వరకు ప్రజలకు అందాయని,ఈ రుణమాఫీ ద్వారా ఇంకొక ముప్పై వేల రూపాయలు అందుతున్నాయని మొత్తంగా ఆరు నెలల పాలనలో అరవై వేల కోట్ల రూపాయలు ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేయడం చాలా గొప్ప విషయమని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి,అబ్దుల్ రెహమాన్,ఖమ్రొద్దిన్,కుర్ర పోచయ్య, షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,జ్యోతి రెడ్డి,మెతుకు కాంతయ్య, హసీనా, పెద్దిగారి తిరుపతి,కీర్తి కుమార్,మూల రవీందర్ రెడ్డి,మూల జైపాల్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దాసరి నర్సింహ రెడ్డి,మాసుంఖాన్,అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## ప్రశ్నించడం న్యాయవాదుల హక్కు..

**రాబోయే అడ్వకేట్స్ హౌస్ బిల్డింగ్స్ సొసైటీ ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని బరిలో నిలపాలి.**

**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సేల్ చైర్మన్, మాజీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్**




**కరీంనగర్, జులై 18(నినాదం న్యూస్ ):** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సీనియర్ న్యాయవాది రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఇట్టి సమావేశానికి డిసిసి లీగల్ సెల్ చైర్మన్ రూపురెడ్డి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన వహించగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సేల్ చైర్మన్, మాజీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.సమావేశానికి హాజరైన పలువురు న్యాయవాదులు సూచనలు సలహాలు చేయడంతో పాటు వారి అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. న్యాయవాది, మాజీ డిసిసి లీగల్ సెల్ చైర్మన్ రూప్ రెడ్డి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బలోపేతం కావాలి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఏజిపి కల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ, రాబోయే అడ్వకేట్స్ హౌస్ బిల్డింగ్స్ సొసైటీ ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని బరిలో నిలపాలి. ఆ అభ్యర్థి గెలుపు కోసం పార్టీకి చెందిన లీగల్ సెల్ సభ్యులు కృషి చేయాలి.న్యాయవాది సంజీవరెడ్డి మాట్లాడుతూ, మనదంతా న్యాయవాదుల కుటుంబం, న్యాయవా దులందరికీ హౌసింగ్ సొసైటీ కావాలి, మంత్రి సహకారంతో న్యాయవాదులకు ఇంటి నిర్మాణ స్థలాలు వచ్చే విధంగా కృషి చేయాలి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సేల్ చైర్మన్, మాజీ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ, ప్రశ్నించడం న్యాయవాదుల హక్కు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలను కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యతిరేకించడం జరిగింది, ఈ చట్టాలపై ఇప్పటికే సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నది, పార్టీ ఆదేశానుసారం భవిష్యత్తులో ఈ కొత్త చట్టాలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేయవలసి ఉంటుంది.గత ప్రభుత్వం న్యాయవాదులను మంచివేసింది వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో వారికి తీవ్ర అన్యాయం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కోసం పదేళు ్లగా కష్టపడ్డ న్యాయవాదులకు తప్పకుండా న్యాయం చేస్తాము. న్యాయవాదులు వ్యవస్థలో వారితో ఒక ఉన్నతమైన స్థానాన్ని సంపాదించుకోవడం కోసం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి.ఈ సమావేశంలో న్యాయవాదులు రాచకొండ ప్రభాకర్, ఉప్పుల అంజనీ ప్రసాద్, పివి రాజ్ కుమార్, లుక్క రాజేశం, సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, బద్దం నరసింహారెడ్డి, పెంచాలా లక్ష్మణ్ రావు, మల్యాల సుజిత్ కుమార్, గంగుల దిలీప్, ఎండి నవాజ్, వడ్లూరి కృష్ణ, కొత్తకొండ శంకర్, బోనాల మురళి మనోహర్, పిజ్జా రవికుమార్, కూడలి శ్రీధర్, పంజాల కుమారస్వామి గౌడ్, కనుకుల సంజీవరెడ్డి, బూడిద మల్లేశం, సొల్లు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## గొలుసు కాలువలు పూడిక తీయాలి

**లేదంటే జగిత్యాలకు ముంపు ప్రమాదం : ఎస్సారెస్పీ ఈఈ ఖాన్**



**జగిత్యాల,జూలై 18( నినాదం న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రం శివార్లలోని చెరువులను అనుసంధానం చేస్తూ నిర్మించిన గొలుసు కాలువలు పూడికతో నిండిపోయాయని ఎస్సారెస్పీ ఈఈ ఖాన్ తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని చింతకుంట నుండి కండ్లపల్లి చెరువు, ధరూర్ చెరువుల మధ్య నిర్మించిన గొలుసు కాలువల్లో చెత్తతో నిండిపోయి చెట్లు పెరిగి నీరు ప్రవహించే పరిస్థితి కనిపించడం లేదని తాను క్షేత్రస్థాయిలో చేసిన పర్యటనలో గుర్తించానన్నారు. మున్సిపల్ అధికారులు గొలుసుకట్టు కాలువల్లో పూడిక తీయిం చకపోతే విస్తారంగా వర్షాలు కురిసి చెరువుల్లో నీరు నిండితే చెరువు కట్టలు తెగిపోయి జగిత్యాల జిల్లా కేంద్రం ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో గొలుసుకట్టు కాలువల్లో పూడిక తీయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పూడిక తీయకుండా ఉంటే వర్షాలు విస్తారంగా కురిస్తే మాత్రం జగిత్యాల ముంపకు గురికాక తప్పదని వెల్లడించారు.

## సర్వేనెంబర్ 629లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడండి

**జమ్మికుంట తహసిల్దార్‌కు వినతి పత్రం ఇచ్చిన దళిత సంఘ నాయకులు**



**జమ్మికుంట, జులై 17 (నినాదం న్యూస్):** సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్. జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629లో ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా తిరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైపో తున్న ఇటు రెవెన్యూ అధికారులు గానీ అటు మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం దూరంగా ఉందని సాగర్ అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేనెంబర్ 629 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడకపోతే ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారుల వరకు తీసుకువెళ్తామని ప్రభుత్వ స్థలాన్ని కాపాడే వరకు మా పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు కాపాడా లని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే పట్టించుకోని అధికా రులు ప్రజాప్రతినిధులు రేపు ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని అధికారులు వెంటనే స్వాధీనం చేసుకొని ఆ స్థలంలో నిరుపేదలకు నివేషణ స్థలాలు అందించా లని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ శనిగరపు తరుణ్ రాచపల్లి వంశీ రాచపల్లి రజిని కుమార్ ముంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల వద్ద సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్



**జగిత్యాల,జూలై 18(నినాదం న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.ఎ.రేవంత్ రెడ్డి డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 500 కేంద్రాలలోని రైతు వేదికల వద్ద రైతు నేస్తం కార్యక్రమం, రైతులతో పరస్పర కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతులతో పరస్పరం మాట్లాడటానికి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలో రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఆర్డీఓ ఆనంద్ కుమార్, వ్యవసాయ అధికారిణి వాణి, తహశీల్దార్లు, ఎంపిడిఓలు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, రైతు సంఘు సభ్యులు, రైతులు పాల్గొన్నారు. అంతకుముందు రైతు వేదిక వద్ద వివిధ గ్రామాల రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ సందర్భంగా రైతులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## రైతు రుణమాఫీ ఒక చరిత్రత్మక నిర్ణయం.

**రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.**

**రైతు విగ్రహానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు.**



**జమ్మికుంట, జులై 18 (నినాదం న్యూస్) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇచ్చిన హామీల తోపాటు రైతు రుణమాఫీ చేయడం ఒక గొప్ప చరిత్రత్మక విజయం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో గల రైతు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల దండలు వేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడం సంతోషకరమైన విషయమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని ఆయన అన్నారు. మాట ఇస్తే మడమతిప్పని నేత సీఎం రేవంత్ రెడ్డి అని పార్లమెంటు ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీని కచ్చితంగా అమలు చేసి తీరుతామని ఆగస్టు 15 లోపల రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని సీఎం మాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాట ప్రకారం నేడు మొదటి విడత లక్ష రూపాయల లోపు లోను ఉన్న రైతులకు మాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని వ్యవసాయం దండగ కాదు పండగ అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 15 లోపల మరో రెండు విడతలుగా రైతు రుణమాఫీ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర సతీష్ రెడ్డి, పాపిరెడ్డి ఏం డి సలీం పాతకాల అనిల్ మల్లయ్య ముద్దమల్ల రవి కమలాకర్ సుధాకర్ రమేష్ కిషన్ సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పరగడుపున బొప్పాయి తింటే

**బొప్పాయిలో విటమిన్ సీ ఉంటుంది. దీంతో ఆరోగ్య ప్రయోజనాలు కూడా మెండు. అయితే, పరగడుపున తింటే వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎక్కువగా పొందుతారు.**



**డైజెస్టివ్ ఎంజైమ్..** బొప్పాయిలో పపైన్, కైమోపపైన్ వంటి ఎంజైమ్స్ ఉంటాయి. పరగడుపున బొప్పాయి తింటే ఎంజైమ్స్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. దీంతో కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి సమస్యలను తొలగిస్తుంది.

**ఇమ్యూనిటీ..** బొప్పాయిలో విటమిన్ సీ ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని కూడా పెంచుతుంది. పరగడుపున తీసుకుంటే ఎంతో మంచివి. విటమిన్ సీ పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిపెరుగుతుంది.

**బరువు నిర్వహణ..** బొప్పాయిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు నిర్వహణకు తోడ్పడుతుంది. పరగడుపున బొప్పాయి తింటే కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు పెరగకుండా ఉంటారు.

**స్కిన్ హెల్త్..** బొప్పాయిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ, బీటా కెరోటిన్ ఉంటాయి. ఇది ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి మన చర్మాన్ని కాపాడుతుంది. దీంతో ముఖం మెరిసిపోతుంది. పరగడుపున బొప్పాయిని తీసుకోవడం వల్ల మీ ముఖ రంగు కూడా మెరుగవుతుంది.

**డిటాక్సిఫికేషన్..** బొప్పాయిలో డైటరీ ఫైబర్, ఎంజైమ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది నేచురల్ డిటాక్సిఫైయర్ గా పనిచేస్తుంది. పరగడుపున బొప్పాయిని తినడం వల్ల శరీరంలో విషపదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. పేగు ఆరోగ్యం మెరుగవుతుంది.

**మలబద్ధకం..** మలబద్ధకం సమస్యతో దీర్ఘకాలికంగా బాధపడేవారికి కూడా బొప్పాయి మంచిది. ఇందులోని ఫైబర్ కంటెంట్, డైజెస్టివ్ ఎంజైమ్ నేచురల్ గా మలబద్ధకం సమస్యకు రెమిడీగా పనిచేస్తుంది.

**గుండె ఆరోగ్యం..** బొప్పాయిలో పొటాషియం కావాల్సిన మినరల్స్ ఉంటాయి. ఇది బీపీ, కార్డియోవాస్క్యులర్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఉదయం బొప్పాయిని తసీఉకోవడం వల్ల బీపీ లెవల్స్ అదుపులో ఉంచి గుండె సమస్యలు రాకుండా నివారిస్తుంది.

**న్యూట్రియేంట్..** బొప్పాయిలో న్యూట్రియేంట్స్ పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు ఇందులో విటమిన్ సీ, పొటాషియంతోపాటు విటమిన్ ఏ, ఇ, కే, బీ మినరల్స్ ఉంటాయి.

**కంటి చూపు..** బొప్పాయిలోని బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఏ గా మారుతుంది. కంటి సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

## కొబ్బరి చిప్పలతో...
# కొత్త బ్యాటరీలు!




**నగరాల్లోనే కాదు- పట్టణాల్లోనూ ఇన్వర్టర్ల వినియోగం పెరుగుతోంది. వాటితోపాటూ ఇంటింటా సౌరవిద్యుత్తు ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ఇక, స్కూటర్ నుంచి బస్సుల దాకా అన్నీ ఇప్పటికే 'ఈవీ'లుగా మారుతున్నాయి. వీటన్నింటికీ బ్యాటరీ అవసరం తప్పనిసరి కదా! లెడ్-యాసిడ్, లిథియం-అయాన్ ఇలా బ్యాటరీ రకం ఏదైనా సరే- వాటి సామర్థ్యాన్ని 125 శాతం పెంచేస్తోంది 'కాంక్రి' అనే స్టార్టప్. అదీ... ఖాళీ కొబ్బరి చిప్పలతో! వాటికీ బ్యాటరీలకీ లింకేమిటని ఆశ్చర్యపోతున్నారు కదా... అయితే కాంక్రి గురించి మీరు తెలుసుకోవాల్సిందే!**

భవిష్యత్తులో ఒక్క ఎలక్ట్రిక్ వెహికల్స్(ఈవీ) మాత్రమే కాదు- ఇంటింటికీ సౌరవిద్యుత్తు వాడకం కూడా పెరిగే అవకాశం ఉంది. ఆ కరెంటుని నిల్వ చేయడానికి బ్యాటరీల అవసరమూ పెరుగుతుంది. అలా 2030 కల్లా మనదేశంలో 680 గిగా వాట్ల మేరకు 'గ్రిడ్' బ్యాటరీ స్టోరేజీ పెరుగుతుందట. ఇప్పటికే ఏటా 80 గిగా వాట్ల వంతున కొత్త బ్యాటరీలు వస్తున్నాయట! పెట్రోలు, నేలబొగ్గుకి ప్రత్యామ్నాయ ఇంధనంగా వీటిని తెస్తున్నారన్న విషయం మనకు తెలుసు. కానీ- ఈ బ్యాటరీల తయారీలోనూ ఎంతోకొంత పర్యావరణ విధ్వంసం ఉంటోంది. మన ఇళ్ళలోని ఇన్వర్టర్‌లలో ఉపయోగించే 'లెడ్ యాసిడ్' బ్యాటరీల్లో గ్రాఫైట్ అనే పదార్థాన్ని వాడతారు. ఇక 'ఈవీ'ల్లో వాడే ఆధునిక బ్యాటరీల్లో గ్రాఫైట్‌తోపాటూ లెడ్, లిథియం అనే లోహాల్ని ఉపయోగిస్తారు. సమస్యేమిటంటే... ఈ గ్రాఫైట్, లెడ్, లిథియం- వీటన్నింటినీ నేలని తవ్వి తీయాల్సిందే! ఆ మేరకు పర్యావరణానికి ముప్పు ఏర్పడ్డట్టే. అందుకే వాటికీ ఓ ప్రత్యామ్నాయం చూపించాలనుకున్నారు అక్షయ్ జైన్, మహీ సింగ్ అనే యువజంట. అందుకు ఖాళీ కొబ్బరి చిప్పల్ని ఎంచుకున్నారు!

**సింగపూర్‌లో వచ్చిన ఐడియా!...** అక్షయ్, మహీ- ఇద్దరిదీ రాజస్థాన్‌లోని జైపూర్. ఒకే స్కూల్లో చదివారు. బీటెక్‌లో కాలేజీలు మారినా మనసులు కలిశాయి. ముందు అక్షయ్ సింగపూర్ వెళ్ళి అక్కడి జాతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీలో చేరాడు. రెండేళ్ళ తర్వాత మహీ కూడా అక్కడి నన్యాంగ్ వర్సిటీలో మాస్టర్స్ చేయడానికి వచ్చింది. అక్కడ చదువుతున్నప్పుడే ఇద్దరూ పర్యావరణహిత ఇంధనాలపైన ఆసక్తి పెంచుకున్నారు. కాగితాలు, జుట్టు, రబ్బరు, ప్లాస్టిక్... ఇలా 15 రకాల వ్యర్థాలతో ఎరువుల్ని తయారుచేయడానికి ప్రయత్నించారు. వాటన్నింటినీ కాదనుకుని చివరికి- కొబ్బరి చిప్పలపైన దృష్టిపెట్టారు. వాటిని కాల్చి- ఆ కాల్చిన పొడి నుంచి 'నానో కార్బన్స్' అనే అతిసూక్ష్మ, నల్లటి పొడిని వేరు చేసే ఓ విధానాన్ని కనిపెట్టాడు అక్షయ్ జైన్. దానిపైన పేటెంట్ కూడా తీసుకున్నాడు. కొబ్బరి చిప్పలోని గట్టిదనానికి తగ్గట్టే ఈ 'నానో కార్బన్స్'కీ మన్నిక ఎక్కువని నిరూపించాడు. వీటిని బ్యాటరీల్లో వాడొచ్చన్న విశ్వాసంతో- అజయ్, మహీ జంట మళ్ళీ భారత్‌కి వచ్చారు!

**ఇలా చేస్తారు...** భారత్‌కి వచ్చాక పలు బ్యాటరీ కంపెనీల మెట్లు ఎక్కారు అజయ్, మహీలు. తమ నానో కార్బన్స్‌ని 'లెడ్ ఆసిడ్' బ్యాటరీల్లో గ్రాఫైట్‌కి బదులుగానూ, ఆధునిక లిథియం-అయాన్ బ్యాటరీల్లో లెడ్, లిథియంలకి ప్రత్యామ్నాయంగానూ ఉపయోగించవచ్చని చెప్పారు. అంతేకాదు, తమ ఆవిష్కరణలోని ప్రత్యేకత వల్ల బ్యాటరీ సామర్థ్యం 125 శాతం మేరకు పెరుగుతుందనీ నిరూపించారు. ఎంత మంచి ఆవిష్కరణ అయితేనేం- మొదట్లో వీళ్ళనెవరూ నమ్మలేదు. కనీసం ప్రయోగాలకి ల్యాబుని అందించడానికీ వెనకాడారు. దాంతో- తమకున్న అతితక్కువ వనరులతోనే రోజుకి 'ఒక్క గ్రాము' నానో కార్బన్‌ని తయారుచేసి సంతృప్తి పడేవాళ్ళు అక్షయ్-మహీలు. అలా ఒకటీరెండూ కాదు ఏడేళ్ళపాటు నిరీక్షించాల్సి వచ్చింది ఇద్దరూ!

**ఆ తర్వాతే...** 2020 తర్వాత ప్రభుత్వాలు విద్యుత్తు వాహనాలకి భారీ ఎత్తున రాయితీలు ఇవ్వడం మొదలుపెట్టాయి. దాంతో బ్యాటరీల అవసరం పెరిగింది. అప్పుడే కంపెనీలు వీళ్ళ ఆవిష్కరణని సీరియస్‌గా తీసుకోవడం ప్రారంభించాయి. తమ ల్యాబుల్ని వాడుకోవడానికి అనుమతీ ఇచ్చాయి. అలా వాళ్ళు పెద్ద ఎత్తున నానో కార్బన్స్‌ను తయారుచేశాకే 'బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్' వీళ్ళ పద్ధతి సురక్షితమేనంటూ సర్టిఫికెట్ ఇచ్చింది. దాంతో 'కాంక్రి' పేరుతో 2020లో స్టార్టప్‌ని ఏర్పాటుచేశారు. పదేళ్ళ వాళ్ళ కష్టానికి ఫలశ్రుతిగా అన్నట్టు ఇటీవల కేంద్ర ఇంధన వనరుల శాఖ ప్రతిష్ఠాత్మక 'నేషనల్ ఎనర్జీ ఎఫిషియంట్ ఇన్నొవేషన్' అవార్డుని అందించింది. ప్రస్తుతం లారెస్, ల్యూమినస్ సహా దేశంలోని పలు బ్యాటరీ కంపెనీలు వీళ్ళ నానో కార్బన్స్‌తో సరికొత్త బ్యాటరీలు తయారుచేస్తున్నాయి. ఒకప్పుడు రోజూ 'ఒక్క గ్రాము' మాత్రమే నానో కార్బన్స్ తయారుచేస్తూ సంతృప్తి పడ్డ అక్షయ్, మహీలు- ఇప్పుడు ఆయా కంపెనీల కోసం రోజూ 2000 కిలోల మేరకు తయారుచేసి అందించే పారిశ్రామికవేత్తలయ్యారు! అంతేకాదు, వందలాది రైతుల నుంచి కొబ్బరి చిప్పల్ని సేకరిస్తూ వాళ్ళకి ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగానూ మారారు!







# అవని

## మీ వయస్సు ప్రకారం మీకు ఎంత నిద్ర అవసరమో తెలుసా?

**ఈ కాలంలో నిద్రలేమి సమస్యతో విపరీతంగా బాధపడుతున్నారు. దీనికి స్ట్రెస్ కారణం కావచ్చు. ఏ ఇతర అనారోగ్య సమస్యలు కావచ్చు. అయితే, నిద్రలేమితో చాలామంది ఇతర అనారోగ్య సమస్యల కలుగుతాయి. అయితే, మీ వయస్సు రీత్యా ప్రతిరోజూ ఎంత నిద్ర అవసరమో తెలుసుకుందాం.**



నవజాత శిశువు.. అప్పుడే పుట్టిన శిశువు నుంచి మూడు నెలల పిల్లల వరకు నిద్ర అందరి కంటే ఎక్కువ అవసరం ఉంటుంది. నవజాత శిశువుకు రోజుకు దాదాపు 14- 17 గంటల నిద్ర అవసరం.

చిన్నపిల్లలు.. నాలుగు నెలల నుంచి 11 నెలల వరకు చిన్నపిల్లలకు రోజుకు 12-15 గంటల నిద్ర అవసరం ఉంటుంది. ఏడాది నుంచి రెండేళ్లు ఉన్న పిల్లలకు ప్రతిరోజూ 11 నుంచి 14 గంటల నిద్ర అవసరం ఉంటుంది. ఇది మంచి మెదడు పనితీరుకు ఎంతో అవసరం.

ప్రీ స్కూలర్స్.. మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఉన్న పిల్లలు ప్రతిరోజూ నిద్ర 10 గంటల నుంచి 13 గంటలు అవసరం ఉంటుంది. వీళ్లు ప్రీ స్కూల్ కు చెందినవారు. స్కూళ్లకు వెళ్లే ఆరు నుంచి 12 ఏళ్ల వయస్సు ఉండే పిల్లలకు సరైన నిద్ర అవసరం. ఇది వారి ఎదుగుదలకు ఎంతో అవసరం. ప్రతిరోజూ 9-12 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

టీనేజీ..13 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వయస్సు ఉన్న టీనేజీ పిల్లలు స్పోర్ట్స్, చదువులతో ఎక్కువగా అలసిపోతారు. ఈ సమయంలో వారి అవయవాలు కూడా పెరుగుతుంటాయి. టీనేజీ ఉన్నవారికి ప్రతి రోజూ 8 నుంచి 10 గంటల నిద్ర అవసరం ఉంటుంది.

పెద్దలు..ఇక 18 నుంచి 60 ఏళ్ల వయస్సు ఉన్నవారు ఉద్యోగాలు, ఫ్యామిలీ వర్క్‌తో బిజీగా ఉంటారు. వీళ్లు ఎక్కువ స్ట్రెస్‌కు కూడా గురవుతారు. ఈ వయస్సు వారికి ఎక్కువ రెస్ట్ కూడా అవసరం. ఈ వయస్సుకు చెందినవారు ప్రతిరోజూ 7-9 గంటల నిద్ర అవసరం. 61 ఏళ్లు ఆపైన ఉన్నవారికి ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం అవుతుంది. ఈ వయస్సువారిలో నిద్రలేమి కూడా వేధిస్తుంది. దీనికి ప్రధాన కారణం వారి ఆరోగ్య సమస్యలు

# నినాదం మార్కెట్

## ఇన్ఫోసిస్ జూన్ త్రైమాసికంలో నికర లాభం రూ.6368 కోట్లు





ప్రముఖ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికం నికర లాభాల్లో ఏడు శాతం వృద్ధి సాధించి రూ.6,368 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం గడించింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సర గ్రోత్ గైడెన్స్ అంచనాలు పెంచేసింది. 2023-24 తొలి త్రైమాసికంలో ఇన్ఫోసిస్ రూ.5,945 కోట్ల నికర లాభం గడించినట్లు బీఎస్ఈ ఫైలింగ్ లో తెలిపింది. అయితే గత ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంతో పోలిస్తే మాత్రం కంపెనీ నికర లాభం 20 శాతం తగ్గింది. గతేడాది మార్చి త్రైమాసికంలో 7,969 కోట్ల నికర లాభం సంపాదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ గ్రోత్ గైడెన్స్ 3-4 శాతం ఉంటుందని అంచనా వేసింది. 2024-25లో కంపెనీ గ్రోత్ గైడెన్స్ 1-3 శాతమే ఉంటుందని ఇన్ఫోసిస్ అంచనా వేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటును బట్టి 15 వేల నుంచి 20 వేల మంది కొత్త ఉద్యోగులను నియమించుకుంటామని ఇన్ఫోసిస్ ఎండీ కం సీఈఓ సలీల్ పరేఖ్ చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో నిర్వహణ లాభాలు 21.1 శాతం పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20-22 శాతం నిర్వహణ లాభాలు ఉంటాయని అంచనా వేస్తున్నట్లు సలీల్ పరేఖ్ చెప్పారు. తమ క్లయింట్ల క్లౌడ్ ఫౌండేషన్ డేటాసెట్స్ ఆధారంగా జనరేటివ్ ఏఐపై ఫోకస్ చేసినట్లు తెలిపారు.

## ఆరు సెషన్లలో జూమ్.. రూ.76 వేలు దాటిన బంగారం ధర..

దేశీయంగా కొనుగోళ్ల మద్దతు లభించడంతో బులియన్ మార్కెట్లో బంగారం ధర ధగధగ మెరుస్తున్నది. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో పది గ్రాముల బంగారం (24 క్యారట్స్) ధర రూ.700 వృద్ధి చెంది రూ.76,400లకు దూసుకెళ్లింది. ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్ పై రూపాయి మారకం విలువ తగ్గడం కూడా బంగారం ధర పెరుగడానికి కారణం. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వద్ద అందుబాటులో ఉన్న ధరల ప్రకారం బుధవారం తులం బంగారం ధర (24 క్యారట్స్) రూ.75,700లతో ముగిసింది. వరుసగా ఆరు సెషన్లలో బంగారం ధర పెరగడంతో దేశ రాజధానిలో గురువారం తులం ధర రూ.76,400లకు చేరుకున్నది. మరోవైపు కిలో వెండి ధర రూ.400 తగ్గి, రూ.94 వేలకు పడిపోయింది. బుధవారం కిలో వెండి ధర రూ.94,400 వద్ద స్థిర పడింది. గురువారం అమెరికా డాలర్‌పై రూపాయి మారకం విలువ ఆరు పైసలు పతనమై జీవిత కాల కనిష్టం రూ.83.64లకు పతనమైంది.అంతర్జాతీయంగా కామెక్స్ గోల్డ్ లో ఔన్స్ బంగారం ధర 6.90 డాలర్లు వృద్ధి చెంది 2466.80 డాలర్లు పలికింది. వచ్చే సెప్టెంబర్ నెలలో వడ్డీరేట్లు తగ్గిస్తామని యూఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటించడంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయని విశ్లేషకులు చెబుతున్నారు.

## దేశీయ స్టాక్ మార్కెట్ల జైత్రయాత్ర..!

### తొలిసారిగా 81వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్..



భారత ఈ క్వారిటీ మార్కెట్ల జైత్రయాత్ర కొనసాగుతున్నది. వరుసగా నాలుగో రోజు మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. గురువారం ట్రేడింగ్‌లో సూచీలు సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. తొలిసారిగా సెన్సెక్స్ 81వేల పాయింట్ల మార్క్‌ను దాటింది. అదే సమయంలో 81వేల పాయింట్ల ఎగువ ముగియడం మరో విశేషం. ఇక నిఫ్టీ సైతం జీవితకాల గరిష్టానికి చేరింది. బెంచ్ మార్క్ సూచీలు గురువారం ఉదయం స్వల్ప నష్టాల్లో మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల ప్రభావం దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపింది. టీసీఎస్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ అంచనాలకు మించి త్రైమాసిక ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయ రంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. దానికి తోడు బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ షేర్లు సైతం మద్దతు ఇవ్వడం సూచీలు కోలుకొని సరికొత్త శిఖరాలను అందుకున్నాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 80,514.25 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత ఇంట్రాడేలో 80,390.37 పాయింట్ల కనిష్టానికి పతనమైన సెన్సెక్స్.. ఆ తర్వాత 81,522.55 పాయింట్ల గరిష్టానికి చేరుకొని ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. చివరకు 626.91 పాయింట్ల లాభంతో 81,343.46 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం నిఫ్టీ సైతం 24,543.80 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 24,504.45 పాయింట్ల కనిష్టానికి చేరిన నిఫ్టీ.. ఆ తర్వాత కోలుకొని 24,837.75 పాయింట్లకు పెరిగి జీవితకాల గరిష్టాన్ని అందుకున్నది. చివరకు 187.85 పాయింట్ల లాభంతో 24,800.85 వద్ద స్థిరపడింది. భారతీయ ఈక్విటీ మార్కెట్లు తొలిసారిగా గరిష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్‌లో 1,192 షేర్లు పురోగమించగా.. 2,194 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టీసీఎస్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ, ఓఎన్‌జీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, విప్రో భారీ లాభాల్లో ముగిశాయి. ఏషియన్ పెయింట్స్, హీరో మోటోకార్ప్, గ్రాసిమ్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో నష్టాల్లో ముగిశాయి. సెక్టార్లలో బ్యాంక్, ఆటో, ఐటీ, ఎఫ్ఎంసీజీ, టెలికాం 0.3 నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. క్యాపిటల్ గూడ్స్, మెటల్, పవర్, మీడియా ఒకటి నుంచి 3.5శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం చొప్పున పతనమయ్యాయి.

## విభోర్ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు

మహబూబ్‌నగర్‌లో ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ ప్రకటించింది. ఈ యూనిట్‌లో కొత్తగా జీఐ(గల్వానీజింగ్ ఐరన్) యూనిట్‌ను ప్రారంభించడం వల్లనే ఈ ప్లాంట్ కెపాసిటీ 24 వేల టన్నుల నుంచి 48 వేల టన్నులకు చేరుకున్నదని కంపెనీ ఎండీ విభోర్ కౌశిక్ తెలిపారు. ఈ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు చేయడంతో దేశవ్యాప్తంగా కస్టమర్లకు అందించడానికి వీలు పడనున్నదని, భవిష్యత్తులో ఈ యూనిట్ స్టీల్ ట్యూబ్స్, పైప్స్ ఇండస్ట్రీకి కేంద్ర బిందువుగా మారుతున్నదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. హర్యాన కేంద్రంగా సేవలు అందిస్తున్న వీఎస్‌టీఎల్‌కు దేశవ్యాప్తంగా మహారాష్ట్రలో, తెలంగాణలో ప్లాంట్లు ఉన్నాయి. ఈ రెండు యూనిట్లతో ఏటా 2.21 లక్షల టన్నులను ఉత్పత్తి చేస్తున్నది. అలాగే ఒడిశాలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్లాంట్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 3.41 లక్షల టన్నులకు చేరుకోనున్నది.



### జియో.. ఎయిర్ టెల్.. వొడాఫోన్
## చార్జీల పెంపు ప్రభావం..
### బీఎస్ఎన్ఎల్ వైపు సబ్‌స్క్రైబర్ల మొగ్గు

BSNL
Connecting India

దేశీయ ప్రైవేట్ టెలికం సంస్థలు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా సంస్థలు తమ యూజర్ల ప్రీపెయిడ్, పోస్ట్ పెయిడ్ ప్లాన్ల ధరలు పెంచేశాయి. దీంతో అందరూ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) వైపు చూస్తున్నారు. ఇతర టెలికం సంస్థలతో పోలిస్తే నెలవారీ, త్రైమాసికం, వార్షిక టారిఫ్ ప్లాన్ల ధరలు తక్కువగా ఉండటంతో మొబైల్ ఫోన్ యూజర్లు బీఎస్ఎన్ఎల్ కనెక్షన్ తీసుకోవడానికి ఆసక్తిగా ఉన్నారు. నెలవారీ కనీస చార్జీల ధరల పెంపు నేపథ్యంలో కేవలం ఇన్ కమింగ్ కాల్స్ కోసం ఫోన్లు వాడే వారు బీఎస్ఎన్ఎల్ వైపు మళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారని విశ్లేషకులు అంటున్నారు. ఈ నెల మూడో తేదీ నుంచి జియో, ఎయిర్ టెల్, నాలుగో తేదీ నుంచి వొడాఫోన్ ఐడియా తమ యూజర్ల ప్రీపెయిడ్ పోస్ట్ పెయిడ్ ప్లాన్ల టారిఫ్ చార్జీలు పెంచేశాయి. నాటి నుంచి బీఎస్ఎన్ఎల్ సబ్ స్క్రైబర్ల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఏనెలకానెల సబ్ స్క్రైబర్లను కోల్పోతున్న బీఎస్ఎన్ఎల్.. కొత్త సబ్‌స్క్రైబర్లను చేర్చుకోవడం సానుకూల పరిణామం అని అంటున్నారు. గత రెండు వారాల్లోనే ఇతర టెలికం సంస్థల నుంచి మొబైల్ నంబర్ పోర్టబిలిటీ ద్వారా బీఎస్ఎన్ఎల్ సంస్థకు 2.50 లక్షల మంది మారినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మరో 25 లక్షల మంది కొత్తగా బీఎస్ఎన్ఎల్ కనెక్షన్లు తీసుకున్నారని ఆ వర్గాల కథనం. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని బీఎస్ఎన్ఎల్ సిమ్ కార్డు విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ప్రైవేట్ టెలికం సంస్థలు అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్, డేటా బెనిఫిట్లతో 28 రోజులకు రూ.189, రూ.199 వసూలు చేస్తుంటే.. బీఎస్ఎన్ఎల్ కేవలం 108లకే ఈ బెనిఫిట్లు కల్పిస్తున్నది. అయితే, ఇప్పటికీ బీఎస్ఎన్ఎల్‌లో 4జీ సేవలు అందుబాటులో లేకపోవడం ప్రతికూల అంశం అని చెబుతున్నారు. టెలికం చార్జీల పెంపుతో కొందరు ఇప్పటికిప్పుడు బీఎస్ఎన్ఎల్ వైపు మళ్లుతున్నా, ఇది తాత్కాలికమేనని అంటున్నారు. ప్రైవేట్ కంపెనీలకు పోటీగా 4జీ, 5జీ సేవలు అందించగలిగినప్పుడే బీఎస్ఎన్ఎల్ నిలదొక్కుకోగలదని విశ్లేషకులు చెబుతున్నారు.

# అర్హత గల ప్రతి రైతుకు రైతు రుణమాఫీ అందాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 18(నినాదం న్యూస్):** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రైతు రుణమాఫీ పథకం ఫలాలు జిల్లాలో అర్హత గల ప్రతి రైతుకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి తో కలిసి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పథకాన్ని జిల్లాలోని అర్హత గల ప్రతి రైతుకు అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 35 వేల మంది రైతులు రుణమాఫీ పొందడానికి అర్హత కలిగి ఉన్నారని, మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ పొందే రైతులు 22 వేల మంది ఉన్నారని, వీరికి గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. బ్యాంకు అధికారులు రైతు ఖాతాలలో జమ అయిన మొత్తాన్ని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు అందించాలని, ఇతర రుణాలతో ఈ నగదుకు సంబంధం లేకుండా జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా రుణమాఫీ మొత్తాన్ని అందించాలని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకులలో అధిక మొత్తంలో ఖాతాలు ఉన్నాయని, రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లతో పాటు రైతుల సందేహాలకు ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ పథకాన్ని జిల్లాలో ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన, పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు



**కాగజ్ నగర్ జులై 18 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ క్కలను పెద్ద ఎత్తున రైతుల వ్యవసాయ క్షేత్రాలలో 6.50 ఎకరాల విస్తీర్ణంలో 371 మొక్కలను మోసం గ్రామం, కాగజ్ నగర్ మండలం మరియు పొలంపల్లి గ్రామం దహేగామ్ మండలంలో గురువారం మొక్కలను నాటడం జరిగింది. ఉద్యాన అధికారిణి శాంతి ప్రియదర్శిని మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని, సుస్థిర ఆదాయాన్ని ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని, సంప్రదాయ పంటలతో పోలిస్తే ఇందులో అధిక దిగుబడి తద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చున్నారు. ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులకు ఉద్యాన శాఖ ద్వారా మొక్కలను ఉచితంగా అందజేయడంతో పాటు నిర్వహణ కొరకు ఏకరాకు 2100/- రూపాయలు మరియు అంతర పంటలు సాగుకు ఏకరాకు 2100/- నాలుగు సంవత్సరాల వరకు అందించడం జరుగుతుందని, ఒక రైతు ఎన్ని ఏకరాలైన సాగు చేసుకొనే వెసులుబాటు ఉందని తెలియపర్చారు. కార్యక్రమలో మాట్రిక్స్ ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ అధికారి గౌతమ్ రమేశ్, రైతులు కారు విజ్ఞేష్, తన్నీరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జులై 18(నినాదం న్యూస్):** ఇటీవల కాలంలో సైబర్ మోసాలు అధికమవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఏదో ఒక బ్యాంకు పేరిట, వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు బ్యాంక్ పిక్చర్ లోగో తో వాట్స్‌యాప్‌లో ఏపికె ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని మనము ఓకే చేస్తే మన వాట్స్‌యాప్ వాళ్ళ కంట్రోల్‌కీ వెళ్లిపోతుంది. అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ పే మరియు యు పి ఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏ పి కె ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా గుర్తించదగని ఏ పి కె ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇన్స్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా ౘ1930 కీ కాల్ చెయ్యండి లేదా %ఘఘ.ఎఎవతీఎతీఅఎవ.ర్రశీజ.అఅ% లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయినట్లయితే వీలైనంత తొందరగా దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి రిపోర్ట్ చేయడం ద్వారా మీరు కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ చేసిన దుద్దిల్ల శ్రీను బాబు



**మంథని టౌన్ జూలై 18 (నినాదం న్యూస్)** మంథని మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో తేదీ 26, 27,28 రోజులలో హైదరాబాద్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల ఫోటో ఎక్స్పో పోస్టర్నురాష్ట్రఐటీ ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ సురేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి భానయ్య , మాజీ ఎంపీపీ కొండా శంకర్, ఫోటోగ్రాఫర్ సభ్యులుపాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం ప్రాణాంతకం.. రూరల్ సిఐ అఫ్జలుద్దీన్...




**బెల్లంపల్లి జులై 18 (నినాదం న్యూస్):** మత్తు పదార్థాల వినియోగం ప్రాణాంతకమైందని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక ఎఎంసి క్రీడామైదానంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువకులతో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సిఐ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా తయారు చేయడానికి సంకల్పించిందని అందులో భాగంగా యువత ప్రధాన భూమిక పోషించాలని కోరారు. యువత గంజాయి, మద్యం,సిగరెట్,గుట్కా లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువు,క్రీడల, వ్యాపారాలు,స్వచ్ఛంధ సేవా కార్యక్రమాల పట్ల మక్కువ చూపించాలని,మత్తు పదార్థాలకు బానిస కావద్దని కోరారు. ఎవరైనా ఎక్కడైనా మత్తు పదార్థాలు అమ్మినా,కొన్నా ప్రతి ఒక్కరు బాధ్యతగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని,వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్,తాళ్ల గురిజాల ఎస్సైలు రమేష్ నరేష్ సిబ్బంది పలువురు యువకులు పాల్గొన్నారు.

## రాత్రివేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి
- రాత్రి వేళల్లో ఇసుక తరలిస్తే జరిమానా.. ట్రాక్టర్లు సీజ్
- తహసిల్దార్ కార్యాలయంలో ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ డ్రైవర్లతో సమావేశం



**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం న్యూస్):** రాత్రి వేళల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చ ర్యలు తప్పవని సుల్తానాబాద్ తాహసిల్దార్ మ ధుసూదన్ రెడ్డి మండలంలోని ట్రాక్టర్ డ్రైవర్లను హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ డ్రైవర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మ ధుసూదన్ రెడ్డిమాట్లాడుతూప్రతిరోజు రాత్రి,పగలు తేడా లేకుండా మానేరు వాగు నుండి ఇంటి అవసరాల కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రానికి,వి విధ గ్రామాలకు ఇసుకను రవాణా చేస్తున్నారని అన్నారు. ఇక నుండి రాత్రి వేళ ఇసుక రవాణా చేయవద్దనిఉదయం6 నుండి సాయంత్రం 6గంటల వరకే ఇసుక రవాణా చేయాలని సూచించా రు. సాయంత్రం 6 గంటల నుండి తెల్లవారుజామున 6గంటల వరకు ఒకవేళ అక్రమంగా ఇ సుక రవాణా చేస్తే భారీ జరిమానా విధిస్తూ ట్రాక్టర్లను సీజ్ చేస్తామని తాహసిల్దార్ మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. రెవెన్యూ శాఖ,పోలీస్ శా ఖ,మైనింగ్ శాఖల ఆధ్వర్యంలో నిఘా ఏర్పాటు చేసి రాత్రి వేళలో నడిచే ఇసుక ట్రాక్టర్లను పట్టు కొని సీజ్ చేస్తామని,అందుకోసమే సమావేశం ని ర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్‌తోపాటు పోలీస్సిబ్బంది ట్రాక్టర్ డ్రైవర్లు,ఓనర్లు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శ్రీను బాబు...



**మంథని జూలై 18 (నినాదం న్యూస్):** మంథని యూత్ కాంగ్రెస్ నాయకులు అరెల్లి వరుణ్ గౌడ్ జన్మదిన వేడుకల్లో మంత్రి శ్రీధర్ బాబు సోదరులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జి అరెల్లి కిరణ్, నాయకులు సురేందర్ రెడ్డి, కిషన్ రావు తదితరులు ఉన్నారు.

## మూడవ ప్లాట్ ఫామ్‌పై టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలి



**కాగజ్ నగర్ జులై 18 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రైల్వే చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కైలాస్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడో ప్లాట్ ఫామ్ పై టికెట్ కౌంటర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు .ప్లాట్ ఫామ్‌పై షెడ్లు మరుగుదొడ్లు తాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని రైల్వే అధికారులు హామీ ఇచ్చారు .లిఫ్ట్ సదుపాయం కూడా కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, ఎ ఎస్ ఆర్ మూర్తి,కలికోట రమణయ్య, నాగేశ్వర్ రావు,యెల్ల గౌడు,కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి....

### కాంగ్రెస్ శ్రేణులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు... ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ నైజాం





**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం న్యూస్):** ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ నైజాం అని,రైతు పక్షాన నిలబడి రైతులకు రు ణమాఫీ చే సిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే న ని కాంగ్రెస్ శ్రేణులు అంతటి అన్నయ్య గౌడ్,మి నుపాల ప్రకాశ్రావులు సంతోషం వ్యక్తం చేశారు. 2 లక్షల రైతు రుణమాఫీ చేయడం సంతోష మ ని,కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ,ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభు త్వం 2 లక్షల రూపాయల రుణ మాఫీ చేయడం సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అ ని కొని యాడారు. దేశానికి అన్నం పెట్టే రైతున్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు న డిపించే ఒక బృహత్తరసాహసం రైతురుణ మాఫీ పథకం అని చెప్పారు. రైతుల కళ్ళల్లో ఆనందా న్ని నింపిన ప్రభుత్వానికి రైతుల పక్షాన,కృతజ్ఞ తలు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండాపట్టణంలోని శాస్త్రినగర్ దేవాలయం నుం డి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి పురవీధు ల గుం డా బైక్ ర్యాలీ చేపట్టి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దన్నాయక్ దామో దర్ రావు, వేగోళం అబ్బయ్య గౌడ్,పన్నాల రా ములు, చిలుక సతీష్,అమీర్ శెట్టి రాజలింగం ,మేకల పోశం,రఫిక్,పులి వెంకటేశం గౌడ్,చక్రధర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే...

### కాంగ్రెస్ శ్రేణులు ఐలయ్య యాదవ్,జైపాల్ రెడ్డి...



**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం న్యూస్):** రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీ ఎం రేవంత్ రెడ్డి దే అనికాంగ్రెస్ శ్రేణులు ఐల య్యయాదవ్,జైపాల్ రెడ్డి లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఓదెల మండ లం హరిపురం గ్రామంలోని వ్యవసాయ పొలలో లక్ష రూపాయల వరకు ప్రజా కాంగ్రె స్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడంపై రైతులు హర్షం వ్య క్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు ఎం పీ గడ్డం వంశీకృష్ణ,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ల చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రా హుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిర మ్మ రాజ్యంలో ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లి ఖించదగిన కార్యక్రమం అని కొనియాడారు. ఈ ప్రాంత రైతన్నల కష్టాలు తీర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ని రైతుల అందరం గుం డెల్లో పెట్టి చూసుకుంటామని అన్నారు. ఈ కా ర్యక్రమంలో రైతులు ఎడవెల్లి జైపాల్ రెడ్డి,చింతి రెడ్డి విజేందర్ రెడ్డి,కాసారపు శ్రీనివాస్ గౌడ్,అ మ్ముల బిక్షపతి,గుండేటి అశోక్,గుండేటి సదయ్య,గాజుల ఉపేందర్,గుండేటి వీరయ్య,ఈద కొమురయ్య,అటపెల్లి శంకరయ్య,బొమ్మ ఐలయ్య,ఈద ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌తో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

### పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రిష్ణ



**పెద్దపల్లి రూరల్, జులై 18(నినాదం):** డ్రగ్స్, గంజాయి లాంటి మాదక దవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని పెద్దపల్లి సీఐ క్రిష్ణ అన్నారు. పట్టణంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో డ్రగ్స్ దుష్పరిణామాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి వల్ల ఆరోగ్యం నాశనం కావడంతో పాటు కేసుల పాలు కావడం ఖాయమన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల ఎదురయ్యే అనర్ధాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 మల్లేష్, కానిస్టేబుల్ శంకర్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం


- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...
- రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్...



**సుల్తానాబాద్, జూలై 18 (నినాదం న్యూస్):** రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర సచివాలయం నుంచి శాసన మండలి చైర్మన్,శా సనసభ స్పీకర్,డిప్యూటీ సీఎం,వ్యవసాయ శాఖ మంత్రి,ఇతర మంత్రి వర్యులు,రాష్ట్ర ఉన్నతాధి కారులతో కలిసి రైతు రుణమాఫీ మొదటి విడత నిధుల విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తా నాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా రాష్ట్రంలోని పలు రైతుల నుంచి ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఫీడ్ బ్యాక్ స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన 8 నెలల లోపు 2 లక్షల రూపాయలను ఏకకాలం లో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తున్నామని,2 విడతలో లక్షన్నర వరకు,3 విడతలో రెండు లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని సీఎం తెలి పారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూమి ఉండి రుణం తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ పథకం వర్తింపజేస్తామని, రేషన్ కార్డు రుణమాఫీ పథకానికి ప్రామాణికం కాదని,12 డిసెంబర్ 20 18 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు,రెన్యువల్స్ ను అసలు వడ్డీ కలిపి ప్రతి రైతు కుటుంబానికి 2 ల క్షల వరకు రుణమాఫీ వర్తింప చేస్తామని సీఎం పేర్కొన్నారు. రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రై తు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,జి ల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.ఆదిరెడ్డి,ఉ ద్యానవన శాఖ అధికారి సి.జగన్మోహన్ రెడ్డి,సుల్తానాబాద్,చిన్నకల్వల పిఎసిఎస్ చైర్మన్లు శ్రీగిరి శ్రీనివాస్, మోహన్ రావు, రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### పెద్దపల్లిలో నిర్వహించిన రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి రూరల్,జులై18( నినాదంన్యూస్) :** రైతులు సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మొదటి విడతలో రాష్ట్రంలోని 11.50 లక్షలకు మంది రైతులకు రూ. 6098 కోట్లు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేసిన ఘనత రేవంత్ సర్కార్ దేనని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడానికి పురస్కరించుకుని గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుండి జండా చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన శుభపరిణామమని విజయ రమణారావు కొనియాడారు. అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే బృహత్తర సాహసమే రుణమాఫీ అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీతో పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 17 వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మరో 2 వేల మంది రైతులకు వివిధ బ్యాంకుల్లో పొందిన రుణాలకు రుణమాఫీ వర్తించేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వెన్నంటి ఉంటుందని అభయమిచ్చారు. ఈ దశాబ్ధపు అతి పెద్ద వేడుక, రైతన్నలకు రుణమాఫీగా అభివర్ణించారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట



**మంథని జూలై 18 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం పోతారం గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడికి పంపించి, ఇప్పటి నుంచి వారి భవితకు బాటలు వేయాలని అన్నారు. అంగన్వాడిలో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారంతోపాటు చిన్నారులు అన్ని రకాలుగా ఎదిగేలా విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, త దితరులున్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలపై అవగాహన

### మంథని ఎస్ఐ వెంకటకృష్ణ



**మంథని జూలై 18 (నినాదం న్యూస్):** గంజాయి,మాదకద్రవ్యాల పై గురుకుల పాఠశాలలో మంథని ఎస్ఐ వెంకటకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంథని గురుకుల పాఠశాలలో గంజాయి, మాదక ద్రవ్యాల వాడకం, వాటి వల్ల కలిగే నష్టాలపై బుధవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాటు చేసుకొని జీవితాలు నాశనం చేసుకోవొద్దు అన్నారు. విద్యార్థులు చదువు పై దృష్టి పెట్టి ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకము కానీ సేవిస్తూ కానీ కొనుగోలు చేస్తూ కానీ పట్టుపడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి అమ్మకం రవాణా గురించి సమాచారం అందినట్లయితే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు వెంటనే 100 కు డయల్ చేసి సమాచారం అందించాలని వారు తెలిపారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రహదారి అధ్వానం..

## ప్రయాణం నరకప్రాయం

- ఇసుక లారీల తాకిడికి ధ్వంసమైన మంథని- ఓడేడు రోడ్డు
- అడుగడుగునా గుంతలలో ప్రయాణికుల అవస్థలు



**మంథని, జులై18(నినాదం న్యూస్):** ఇసుక లారీల తాకిడికి మంథని- ఓడేడు రహదారి రూపురే ఖలు మారిపోయింది. 20 కిలోమీటర్ల దూరంలో గుంతల మయమైంది. మంథని నుంచి ముత్తారా నికి వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. కొన్ని నెలల క్రితం వరకు ముత్తారం మండలంలోని మానేరు పై ఇసుక రీచ్‌లు కొనసాగాయి. అక్కడినుంచి వందలాది లారీలు హైదరాబాద్, కరీంనగర్, తదితర పట్టణాలకు ఇసుకను తరలించాయి. ఇసుక లారీలు ఓవర్ లోడ్‌తో వెళ్లడం వల్ల మంథని -ఓడేడు మధ్య ఉన్న ప్రధాన రహదారి దెబ్బతిని రూపురేఖలు మారింది. పలుచోట్ల తారు కనుమరుగై మట్టి రోడ్డును తలపిస్తోంది. లారీల తాకిడికి పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడగా ఇటీవలి వర్షాలతో పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో రాకపోకలంటే ప్రయాణికులు భయపడాల్సి వస్తోంది. గుంతల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే వాహనాల కట్టలు విరుగుతున్నాయి. రాత్రివేళ ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోంది. ఈ రహదారి పరిస్థితి ఎండకు దమ్ము.. వానకు బురదన్నట్లు మారింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా మరమ్మతుల ఊసే లేకుండా పోయింది. రహదారి దుస్థితి గురించి ఆర్ అండ్ బి సహాయ ఇంజనీరు జావిద్ ను అడుగగా మరమ్మతుల కోసం రూ.45 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే నిదులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు.



## మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు : ఎస్సై రాజారాం

**గంజాయి, డ్రగ్స్ పై ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై**

**కారేపల్లి, జూలై 18 (నినాదం న్యూస్):** గంజాయి మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దని కారేపల్లి ఎస్సై రాజారాం అన్నారు. కారేపల్లి లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు గంజాయి పై గురువారం రాత్రి ఎస్సై రాజారాం అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి తీసుకోవడం వలన జీవితాలు ఆగమవుతాయని, అనారోగ్య సమస్యలు తలెత్తి జీవితాలు ఆగం అవుతాయని సూచించారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ఆ దిశగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు గురైతే భవిష్యత్తు అయోమయం, ప్రశ్నార్థకంగా ఉంటుందనన్నారు. తల్లిదండ్రులకు, విద్యా బోధన అందించిన గురువులకు, ఉన్న ఊరికి మంచి పేరు తీసుకువచ్చి మన్ననలు పొందాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ శంకర్, హాస్టల్ వార్డెన్ కృష్ణ, హాస్టల్ సిబ్బంది గొడుగు శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన సబ్బని వెంకట్



- మంటల్లో నష్టపోయిన చిరు వ్యాపారులకు ఆర్థిక సాయం అందజేత
- చిరు వ్యాపారుల ఆవేదనతో మనసు చలించింది
- బాధితులకు అండగా నిలుస్తా :సామాజికవేత్త సబ్బని వెంకట్

**జమ్మికుంట, జూలై 18 (నినాదం న్యూస్) :** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని బాధితులకు అండగా నిలవాలి తప్ప పరామర్శలు పలకరింపులు వారి ఆవేదనను తీర్చలేవని ప్రముఖ సామాజికవేత్త హెచ్‌సిఎల్ డైరెక్టర్ జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గత మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదానికి ఆహుతైన చిరు వ్యాపారుల సముదాయాన్ని పరిశీలించి నష్టపోయిన 30 షాపుల యజమానులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయం అందించి వారికి అండగా నిలబడ్డారు. గురువారం నష్టపోయిన షాపులను పరిశీలించి బాధితుల గోడును విన్న సబ్బని వెంకట్ వారిని ఓదార్చి మీకు అండగా నేను ఉంటానని వారికి భరోసా కల్పించారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని వీరి ఆవేదనను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని వెంకట్ వారికి భరోసా కల్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ బ్రతుకు బండిని లాగుతున్న చిరు వ్యాపారుల దుకాణాలు అర్ధరాత్రి అగ్నికి ఆహుతి కావడంతో మనసు చలించి పోయిందని ఆయన అన్నారు. వ్యాపార సముదాయాలు ఆహుతి కావడం బాధగా ఉందని చేసుకుంటే బ్రతికే వీరి జీవితాలకు స్థానిక నేతలు భరోసా కల్పించి వారికి పెర్మనెంట్ సొల్యూషన్ చూపెట్టాలని ఆయన కోరారు. నేను చేసిన ఈ చిరు సహాయం వారికి కాస్త ఓదార్పు ఇస్తుంది కానీ వారి వ్యాపారానికి తోడ్పాటు అందించాల్సింది స్థానిక నేతలే అని ఆయన అన్నారు. అనంతరం బాధితులందరికీ ఐదు వేల రూపాయల చొప్పున నగదును అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు.

**సబ్బని వెంకట్ మాటల మనిషి కాదు చేతల మనిషి....** ఆర్థిక సహాయం అందుకున్న బాధితులు మాట్లాడుతూ ఎవరెవరో వస్తున్నారు ఏమేమో చెప్తున్నారు కానీ మా బాధను మాకోసం అర్థం చేసుకొని ఎక్కడో హైదరాబాదులో నివసించే ఒక సామాజిక కార్యకర్త మా బాధను అర్థం చేసుకొని మాకు ఆర్థిక సహాయం అందించడం నిజంగా గొప్ప విషయమని ఆ వ్యక్తి నిండు నూరేళ్లు చల్లగా సుఖ సంతోషాలతో జీవించాలని సబ్బని వెంకట్ ను వారు ఆశీర్వదించారు. అడగందే అమ్మయినా అన్నం పెట్టదు కానీ మేము అడగకుండానే మాకోసం



అర్థం చేసుకొని మాకు సహాయం చేసిన గొప్ప మనిషి సబ్బని వెంకట్ అని వారు కొనియాడారు. పార్టీలకు అతీతంగా కేవలం మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందించడం సబ్బని వెంకట్ కు మాత్రమే సాధ్యమైందని వారు ఉన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తి హుజురాబాద్ కు అవసరమని మాటలు చెప్పే వ్యక్తి కాదు చేతలతో నిరూపించే వ్యక్తిగా సబ్బని వెంకట్ నిరూపించు కున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్‌లు కే సి రెడ్డి లావణ్య, కొండ్ర నరేష్, టిఆర్పిఎస్ జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ హుజురాబాద్ మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు సంఘం సత్యనారాయణ రజక సంఘం నాయకులు కొలిపాక శంకర్ తోపాటు సబ్బని వెంకట్ అభిమానులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చింది రుణమాఫీ చేసింది

**- రైతు రుణమాఫీ ఒక చరిత్రత్మక విజయం - రైతు వేదికలో రైతులతో కలిసి సంబరాలు చేసిన ప్రణవ్**

**జమ్మికుంట, జూలై 18 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదని మరోసారి రుజువైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. గురువారం హుజరాబాద్ లోని రైతు వేదికలో రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం రైతులతో కలిసి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని అప్పుడు సోనియాగాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి తెలంగాణ ఇచ్చిందని రాహుల్ గాంధీ రైతు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చాడని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపల 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి 15 రోజుల ముందే రుణమాఫీ చేయడం గొప్ప చరిత్రాత్మక విజయం అని ఆయన అన్నారు. దాదాపు 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో నిలిచిందని ఆయన అన్నారు. గతంలో ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రైతు రుణమాఫీ జరిగిందని ఇప్పుడు మళ్లీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే రుణమాఫీ చేసిందని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ఆయన అన్నారు. సోషల్ మీడియా వేదికగా కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద ప్రయత్నం చేస్తున్నారని వారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కళ్ళు తెరవాలని ఆయన అన్నారు. గతంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేశారని మిగతాది కూడా త్వరలోనే చేయడానికి పార్టీ ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని మరో



15 రోజుల్లో రైతులకు మిగతా రుణమాఫీ కూడా చేస్తారని ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడకుండా ఉండాలని ఆయన సూచించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతు లేనిదే రాజ్యం లేదని రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉందని ప్రణవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సెప్టెంబర్‌లో సైమా అవార్డుల ప్రదానం

సౌత్ ఇండియా ఇంటర్నేషనల్ మూవీ అవార్డు సైమా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సెప్టెంబరు 14, 15వ తేదీల్లో దుబాయ్ వేదికగా జరుగనుంది. ఇప్పటికే ఈ అవార్డుల కోసం పోటీ పగుతున్న చిత్రాలు, నటీనటులు, టెక్నీషియన్ల జాబితా తాజాగా వెల్లడైంది. అయితే ఇందులో సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన 'జైలర్' ఏకంగా 12 విభాగాల్లో, తెలుగులో నాని నటించిన దసరా 11 విభాగాల్లో, హాయ్ నాన్న 10 విభాగాల్లో, మలయాళంలో టోవినో థామస్ నటించిన 2018, కన్నడలో దర్శణ్ నటించిన కాటేరా 8 విభాగాల్లో సైమా అవార్డుల కోసం పోటీ పడుతుండడం విశేషం. తెలుగులో ఉత్తమ చిత్రం జాబితాలో దసరా, బలగం, బేబీ, భగవంత్ సింగ్ కేసరి, హాయ్ నాన్న , విరూపాక్ష చిత్రాలు ఉండగా. ఉత్తమ నటులు జాబితాలో చిరంజీవి, బాలకృష్ణ, నాని, ధనుష్, సాయి ధరమ్ తేజ్ పోటీ పడుతున్నారు. ఉత్తమ కథానాయికల జాబితాలో శ్రీలీల, సంయుక్త, పాయల్ రాజ్ పుత్, కీర్తి సురేశ్, శృతి హసన్, మృణాల్ ఠాకూర్ ఉన్నారు. ఉత్తమ దర్శకులుగా అనీల్ రావిపూడి, గోపీచంద్, సాయి రాజేశ్, బాబీ, కార్తీక్ దండు ఉన్నారు. ఉత్తమ సోర్టింగ్ యాక్టర్స్‌గా బ్రహ్మానందం, రవికృష్ణ, అంగద్ బేడీ, విరాజ్ అశ్విన్, పృథ్వీరాజ్ సుకుమారన్, దీక్షిత్ శెట్టి ఉన్నారు. తమిళంలో ఉత్తమ చిత్రం జాబితాలో నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన 'జైలర్', మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఉదయనిధి,

వడివేలు నటించిన 'మామన్నన్', లోకేశ్ కనగరాజ్ లియో, మణిరత్నం పొన్నియిన్ సెల్వన్-2, వెట్రిమారన్ దర్శకత్వం వహించిన విడుదలై వంటి చిత్రాలున్నాయి. అదేవిధంగా తమిళంలో ఉత్తమ నటుల విభాగంలో రజనీకాంత్, విజయ్, విక్రమ్, శివకార్తికేయన్ (మావీరన్), ఉదయనిధి ఉన్నారు. ఉత్తమ నటి విభాగంలో త్రిష, నయనతార, ఐశ్వర్యా రాయ్, కీర్తి సురేష్, మీతా రఘునాథ్. ఐశ్వర్య రాజేష్ ఉన్నారు. ఉత్తమ దర్శకుల కేటగిరీలో నెల్సన్, లోకేష్ కనకరాజ్, మణిరత్నం, వెట్రిమారన్, అరుణ్ కుమార్, మారి సెల్వరాజ్ ఉన్నారు.

## జైలతర్‌తో పోటీ పడుతున్న దసరా నాని



నినాదం సినిమా

## ఫిల్మ్ సిటీలో శరవేగంగా తండేల్ చిత్రీకరణ



నాగచైతన్య, లేడీ పవర్‌స్టార్ సాయి పల్లవి రెండోసారి తెరపై సందడి చేయడానికి సిద్ధమయ్యారు. వీరిద్దరూ జంటగా 'తండేల్' సినిమా తెరకెక్కుతోంది. చందు మొండేటి దర్శకుడు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. ప్రధాన పాత్రధారులపై కీలకమైన టాకీ పార్టును తెరకెక్కిస్తున్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో నాగచైతన్య, సాయి పల్లవి డీగ్లామర్ పాత్రల్లో నటిస్తున్నారు. పాత్రలు వేషం, సంభాషణలు అత్యంత సహ జంగా ఉంటాయని, భారీ హంగులతో రూపొం దుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని సినీ వర్గాలు తెలిపాయి. 'విరాటపర్వం', 'గార్గి' చిత్రాల్లో నటనకుగానూ ఉత్తమ నటిగా రెండు ఫిల్మ్‌ఫేర్ పురస్కారాల్ని సొంతం చేసుకున్నారు సాయిపల్లవి. ఈ సందర్భంగా ఆమెని 'తండేల్' సినిమా సెట్లో ఆ చిత్రబృందం సత్కరించింది.

# మహేశ్‌బాబు పుట్టిన రోజు

## ఆగస్ట్ 9న మురారి రీ రిలీజ్‌కు న్నాహాలు



మహేష్ బాబు పుట్టినరోజైన ఆగస్టు 9న అభిమానులు తమ అభిమాన నటుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుతూ ఉండటం ఆనవాయితీ. అయితే ఈ సంవత్సరం మహేష్ బాబు అభిమానులు రాజమౌళితో సూపర్ స్టార్ చెయ్యబోయే సినిమా గురించి ఏదైనా సమాచారం ఆరోజు ఇస్తారేమో అని ఎదురు చూస్తున్నారు. కానీ అటువంటిదేమీ ఉండకపోవచ్చు అని తెలుస్తోంది. ఎందుకంటే ఆ సినిమా ఇంకా ప్రీ ప్రొడక్షన్ స్టేజ్ లోనే వున్నట్టుగా భోగట్టా, అందుకని ఆ సినిమా నుండి ఎటువంటి అప్డేట్ ఉండకపోవచ్చు అని అంటున్నారు. అయితే ఆగస్టు 9 న మహేష్ అభిమానులు ఇంకో విధంగా సంబరాలు చేసుకోవచ్చు. 'మురారి' సినిమాని ఆగస్టు 9న మళ్ళీ థియేటర్స్ విడుదల చేస్తున్నారు. మహేష్ బాబు కెరీర్ తొలినాళ్లలోనే దర్శకుడు కృష్ణ వంశి తో పనిచేసే అవకాశం దక్కింది. కృష్ణ వంశి, మహేష్ బాబు కాంబినేషన్ లో వచ్చిన 'మురారి' సినిమా మహేష్ బాబు కెరీర్ లో ఒక కీలకమైన సినిమాగా చూపొచ్చు. ఇందులో మహేష్ బాబు నటన అత్యుత్తమంగా ఉంటుంది. ఈ సినిమా అప్పట్లో విజయవంతమైన సినిమా. నందిగం రామలింగేశ్వర రావు నిర్మాత. మహేష్ బాబు కథానాయకుడిగా నటించడం మొదలు పెట్టిన తరువాత 'మురారి' అతనికి నాలుగో సినిమా. ఈ సినిమాలో పాటలు అన్నీ పెద్ద విజయం సాధించాయి. మణిశర్మ సంగీతం ఈ సినిమాకి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సినిమా కుటుంబ సమేతంగా చూసే సినిమా కూడాను. కృష్ణవంశి అత్యద్భుతంగా తెరకెకెక్కించిన సినిమాలలో 'మురారి' ఒకటి. ఇందులో సోనాలి బెంద్రే కథానాయికగా నటించింది. సత్యనారాయణ, ప్రసాద్ బాబు, శివాజీ రాజా, చిన్నా, అల్లరి రవి బాబు, గొల్లపూడి, రఘుబాబు లాంటి నటీనటులు చాలామంది వుంటారు. లక్ష్మి ఇందులో మహేష్ బాబు తల్లిగా ఒక ముఖ్యమైన పాత్రలో నటించగా, సుకుమారి అనే మలయాళం నటి మహేష్ బాబు నాయనమ్మగా ఇంకో ముఖ్యపాత్రలో కనపడతారు. అందరూ ఎంతో సహజసిద్ధంగా నటించి మెప్పించిన ఈ 'మురారి' సినిమా ఆగస్టు 9న మహేష్ జన్మదిన సందర్భంగా మళ్ళీ థియేటర్స్‌లో విడుదలవుతోంది. అభిమానులు ఈ సినిమాతో మహేష్ జన్మదిన వేడుకల్ని సంబరంగా జరుపుకోవచ్చు అని అనుకుంటున్నారు.



## తేజస్ కంచర్ల విభిన్నమైన చిత్రం

**ఉరుకు పటేల టైటిల్ రోల్‌తో మూవీ**

హుషారు' వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన నటుడు తేజస్ కంచర్ల ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం తేజస్ చేస్తున్న 'ఉరుకు పటేల' చిత్రం.. ప్రేక్ష కులకు ఆయనని మరింత దగ్గర చేస్తుం దని ఎంతో నమ్ముతున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'గెట్ ఉరిక్కి÷డ్' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. ఈ ఫస్ట్ లుక్‌తో పాటు చిత్ర వివరాలను తాజాగా మేకర్స్ తెలియజే శారు. ముందుగా ఈ పోస్టర్‌ను గమనిస్తే.. తేజస్ కంచర్ల పరిగెడుతుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరో వైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తుంటే తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని కలిగించేలా ఉంది. ఈ సినిమాలో ప్రేక్షకులకు కావాల్సిన అన్ని అంశాలు ఉంటాయనే దానికి సింబాలిక్‌గా పోస్టర్‌ని డిజైన్ చేశారు. అలాగే ఈ టైటిల్‌కు మాదిరిగానే.. సినిమా కూడా ఉరుకే ఉరుకు అన్నట్లుగా ఉంటుం దనేలా ఈ ఫస్ట్ లుక్ క్లారిటీ ఇచ్చేస్తోంది.

# డిసెంబర్‌లో కన్నప్ప విడుదల

## పుష్ప-2తో పోటీకి సన్నద్ధం



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. భారీ బడ్జెట్, పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన ఈ సినిమా విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా విష్ణు పెట్టిన పోస్ట్‌తో రిలీజ్‌పై కారిటీ వచ్చింది. 'డిసెంబరు 2024' అని ఆయన ట్వీట్ చేశారు. కన్నప్ప హ్యాష్‌ట్యాగ్ జోడించారు. విడుదల తేదీని త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయి. 'పుష్ప 2' డిసెంబరు 6న రిలీజ్ చేయనున్నట్టు టీమ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' డిసెంబరు మూడు,నాలుగో వారంలో విడుదలయ్యే అవకాశాలున్నాయని సినీ వర్గాల సమాచారం. ఈ పాన్ ఇండియా చిత్రంలో ప్రీతి ముకుందన్ హీరోయిన్. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ఈ సినిమాలో సందడి చేయనున్నారు. విష్ణు.. తిన్నడు పాత్ర పోషించారు. అధిక భాగం షూటింగ్ న్యూజిలాండ్‌లో జరిగింది. కన్నప్ప భక్తి చిత్రం మాత్రమే కాదని, అదొక చరిత్ర అని మోహన్ బాబు ఓ సందర్భంలో అన్నారు. ఈ చిత్రానికి ఆయన నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా టీజర్ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రదర్శితమైన సంగతి తెలిసిందే. ఇటీవల సోషల్ మీడియాలోనూ విడుదలై, ప్రేక్షకులను అలరించింది.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా హాలీవుడ్ లెవల్లో ఉన్న ఈ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ సినిమాను డిసెంబర్‌లో విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మంచు విష్ణు భారీ సాహసం చేయబోతున్నాడు. ఎందుకంటే ఇప్పటికే డిసెంబర్‌ను బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ బుక్ చేసుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ నుంచి పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ మూవీ పుష్ప ది రూల్ రాబోతుంది. డిసెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ సినిమాకు పోటిగా కన్నప్పను దించడం అనేది సాహసంతో కూడుకున్న పని అని ఇది కన్నప్పకు ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. కాగా కన్నప్ప విడుదల తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741